30 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 236 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టీఎస్ ఉన్నారు
మేడారం వెలుతురు జనవరి 29:




## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ

రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య

## అదృష్టంతో విజయం వరించదు


- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సీఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి29 వెలుతురు:**
విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో

## నేటి విచారణకు రాలేను

- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా, • ఇకముందు విచారణకు సహకరిస్తా, • నోటీసులను ఎర్రవల్లికి పంపించండి, • విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి, • సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం




# ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం

పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

రాత్రికి కోటికి మించే అవకాశం

- శాశ్వత అభివృద్ధికోసం మరో 41 ఎకరాల భూసేకరణ
- శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మౌలిక సదుపాయాలు
- జంపన్నవాగునిరంతరంగా పారేలా చర్యలు
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కల వెల్లడి




**మేడారం,జనవరి 29 వెలుతురు:**
మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, గురువారం దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ పక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు

## మామునూరు ఎయిర్‌పోర్ట్ కు భూమి అప్పగింత

- చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం, • ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం




## అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా

- రాజస్థాన్, గుజరాత్ విధానాలు అధ్యయనం చేయాలి, • పునరుత్పాదక ఇంధన రంగాల పనులు వేగవంతం చేయాలి
- ఉస్మానియా తదితర ఆస్త్రలు నిర్మాణం వేగంగా సాగాలి, • అధికారులతో సమీక్షలో సిఎస్ రామకృష్ణారావు సూచన



**హైదరాబాద్,జనవరి 29 వెలుతురు:**
రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు అధికారులను

## స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

- కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు
- టీవీ సిరియల్‌లా సాగుతున్న ట్యాపింగ్
- మంత్రుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు
- మండిపడ్డ బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్



## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

- దేశంలనే అతి పెద్ద గిరజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు



**మేడారం,జనవరి 29 వెలుతురు:**
మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

- పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే, • ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

**అనకాపల్లి,జనవరి29 వెలుతురు:**
దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే.





## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

- ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి

**ముంబై,జనవరి29 వెలుతురు:**
అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు

## పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

- స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానం అవలంబిస్తున్న తెలంగాణ
- నివాస ప్రాంతాల్లోని పరిశ్రమలతో భద్రత, ఆరోగ్య ప్రమాదాలు
- గాలి నాణ్యత పర్యవేక్షణకు రాష్ట్రంలో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు
- త్వరలో గాలి నాణ్యత డాష్ బోర్డులను ప్రారంభిస్తాం
- కాలుష్య ఫిర్యాదులపై వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలు
- గాలి నాణ్యత సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి




**హైదరాబాద్,జనవరి 29 వెలుతురు:**
పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అందుకే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో శాస్త్రీయ విధానాన్ని అనుసరిస్తుందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి విభాగం లో 'గాలి నాణ్యత సూచీ మరియు గాలి నాణ్యత నిర్వహణ' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు స్పష్టమైన, ఉన్నత లక్ష్యం ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం స్వచ్ఛమైన గాలి అన్నారు. నేడు తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా

## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

- కెసిఆర్‌కు నోటీసులపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్




**హైదరాబాద్,జనవరి29( వెలుతురు):**
జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేశారు. సిట్ సంపూర్ణ విచారణ జరిగితేనే తెలుస్తుందని.. నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం

## అదృష్టంతో విజయం వరించదు

పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## నేటి విచారణకు రాలేను

**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.సిట్ అధికారులు గురువారం తనకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్ కు భూమి అప్పగింత

బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోక పోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ పక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.

## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్

చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని ఆయన చెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వాములో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు మహేశ్ కుమార్. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు.

# ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం

వివరించారు. క్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యత ను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప?లక్నవరం?జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.నివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

### పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను గురువారం ఉదయం బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.

మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని అన్నారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది, అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటనలు మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటి, హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది, ఈ అభివృద్ధి మనకు గర్వకారణం అని తెలిపారు.అదే సమయంలో ఇది మనపై బాధ్యతను కూడా మోపుతుంది అన్నారు. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను ఎదురెదురుగా నిలబెట్టలేం, అవి చేతులు కలిపి ముందుకు నడవాలి అని డిప్యూటీ సీఎం అన్నారు.÷ఎస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోందనీ తెలిపారు. అదే సమయంలో జలాశయాల పునరుద్ధరణ, సహజ వనరుల సంరక్షణ, గాలి నాణ్యత మెరుగుదలపై కూడా తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఎందుకంటే శుభ్రమైన గాలి లేకుండా జరిగే అభివృద్ధి నిజమైన ప్రగతి కాదు, అది కేవలం ఆలస్యమైన నష్టం మాత్రమే అని వివరించారు. గాలి నాణ్యత ఒక పర్యావరణ సూచీ మాత్రమే కాదు,అది ప్రజారోగ్య సూచీ, అది ఉత్పాదకత సూచీ మరియు అది ఆర్థిక సూచీ కూడా అన్నారు.2024 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ రిపోర్ట్' సహా ప్రపంచ స్థాయి అధ్యయనాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతున్నాయి అని తెలిపారు. నేడు గాలి కాలుష్యం, అధిక రక్తపోటు తర్వాత, ప్రపంచంలో మరణాలకు రెండో ప్రధాన కారణంగా మారిందనీ, ప్రతి ఏడాది 80 లక్షలకు పైగా అకాల మరణాలకు ఇది కారణమవుతోంది అన్నారు. ఇది మన పిల్లలను, వృద్ధులను, పని చేసే జనాభాను తీవ్రంగా ప్రభావితం చేస్తోందనీ అన్నారు. ప్రపంచ బ్యాంక్ అధ్యయనం ప్రకారం, గాలి కాలుష్యం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏటా నాలుగు ట్రిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లుతోంది, అందుకే శుభ్రమైన గాలి గురించి మాట్లాడినప్పుడు, మనం మనుషుల జీవితాల గురించి,ఆర్థిక బలంపై, సామాజిక శ్రేయస్సు గురించి మాట్లాడుతున్నాం అన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటిగా ఇప్పటికే గుర్తింపు పొందింది, ఇది మనందరికీ గర్వకారణం,కానీ అదే సమయంలో మన నగర వ్యవస్థలు కూడా అంతే వేగంగా పరిపక్వం చెందాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.తెలంగాణ ప్రభుత్వం లక్ష్యాధారితమైన, శాస్త్రీయమైన విధానాన్ని అనుసరిస్తోంది అందులో భాగంగా మొదటి అంశం పర్యవేక్షణ అన్నారు. 2024లో గాలి నాణ్యత పర్యవేక్షణ నెట్‌వర్క్‌ను రెట్టింపు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో 40 కొత్త స్టేషన్లను ఏర్పాటు చేశాం. దీని ద్వారా రియల్‌టైమ్, విశ్వసనీయ డేటా అందుతుందని తెలిపారు.2025లో రాష్ట్ర గాలి శుభ్రత కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. వాహనాలు, రోడ్డు ధూళి, నిర్మాణాలు, పరిశ్రమలు, బహిరంగ దహనం వంటి ప్రధాన కాలుష్య మూలాలను ఈ ప్రణాళిక పరిష్కరిస్తోంది. ఇది ఇప్పటికే అమలులో ఉందనీ తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందిస్తున్నాం. ఈ-బస్సులు, మెట్రో విస్తరణ ద్వారా ప్రజా రవాణాను బలోపేతం చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ మౌలిక వసతులు నిర్మిస్తున్నాం. పాత, కాలుష్యకర వాహనాలను తొలగించేందుకు రిజిస్టర్డ్ వాహన స్క్రాపింగ్ కేంద్రాలను ప్రారంభించాం అని వివరించారు. పరిశ్రమల ఉద్గారాలను నిరంతర పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా కాలుష్య నియంత్రణ మండలి సర్వర్లకు అనుసంధానిం చామని. శుభ్రమైన ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తు న్నామని, అలాగే నియమావళి అమలును కఠినతరం చేస్తున్నాం అని భట్టి వివరించారు. 2025 పునరుత్పాదక శక్తి విధానం ద్వారా 2030 నాటికి సౌర, గాలి, గ్రీన్ హైడ్రజన్ ద్వారా 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించాం. ఇది కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు సుమారు 32 శాతం కాలుష్యానికి కారణమవుతున్నాయని ప్రజెంటేషన్ వెల్లడించిందనీ తెలిపారు. నేరుగా వచ్చే ధూళి కణాలపై నియంత్రణ ఉన్నప్పటికీ, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ వంటి ఇతర కాలుష్యాలపై మరింత దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం ఉదాహరణగా మనం చూశాం. ఒకప్పుడు నగర చివరన ఉన్న పరిశ్రమలు నేడు నివాస ప్రాంతాల మధ్య ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు ఆర్ఆర్ఆర్ లోపల అనేక ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఉన్నాయి అన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భద్రత, ఆరోగ్య పరంగా తీవ్రమైన ప్రమాదాలను సృష్టిస్తుంది అని పేర్కొన్నారు. నివాస ప్రాంతంలో జరిగే పరిశ్రమల ప్రమాదం పెద్ద విపత్తుగా మారవచ్చు అన్నారు. కాబట్టి పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ, జోనింగ్ సంస్కరణలు, మెరుగైన భూ వినియోగ ప్రణాళికలను తీవ్రంగా పరిశీలించాలి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే గాలి నాణ్యత డ్యాష్‌బోర్డును త్వరలో ప్రారంభించాలని భావిస్తున్నాం అని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కాలుష్య ఫిర్యాదులకు వేగంగా స్పందించేందుకు ప్రత్యేక చర్యల బృందాలను ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తాం, ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆ కేంద్రాలను విస్తరిస్తాం అన్నారు. ఈ సదస్సు జాతీయ, అంతర్జాతీయ నిపుణులను ఒక వేదికపైకి తీసుకొచ్చింది. వారి అనుభవం, డేటా, ఆవిష్కరణలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. సంబంధిత శాఖలన్నీ ఈ ఉత్తమ విధానాలను తెలంగాణ అవసరాలకు అనుగుణంగా అధ్యయనం చేసి అమలు చేయాలని కోరుతున్నాను అని తెలిపారు.

## అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా

ఆదేశించారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో నిర్ణీత కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన, వైద్య ఆరోగ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, మైన్స్, టిజిఐఐసి, భారత ఫ్యూచర్ సిటీ , ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తదితర శాఖల పనితీరుపై విభాగాల వారీగా గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో, టిజి ఎస్‌పిడిసిఎల్, టిజి ఎన్‌పిడిసిఎల్ విభాగాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతి, అలాగే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా వివిధ డిస్కంలలో అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై సి.ఎస్ కు వివరించారు. ఇ-గవర్నెన్స్, తదితర అంశాలు, అండర్ గ్రౌండ్ కేబులింగ్, విజన్ 2047 లక్ష్యాలు, గ్రేటర్ హైదరాబాద్ భవిష్యత్ విద్యుత్ అవసరాల మేరకు ప్రతిపాదించిన చంద్రవెల్లి, రాయదుర్గం, షాద్ నగర్, పరిగి లో విద్యుత్ సబ్ స్టేషన్ల పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ÷ూష్ట్రంలో వరంగల్, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, న్యూ ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రి విస్తరణ పలు ప్రాంతాలలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల పురోగతి, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, వైద్య సదుపాయాల లభ్యత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల సరఫరా, వైద్య శాఖలో నర్సింగ్, వైద్యుల నియమకాలు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఇహెచ్ఎస్ పథకం, వైద్య పరికరాల సరఫరా తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సి.ఎస్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, పథకాల అమలుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సి.ఎస్, లక్ష్యాల సాధనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. మాతా?శిశు ఆరోగ్యం, సంక్రమణ రోగాల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆసుపత్రుల్లో పరిశుభ్రత, రోగులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జి.హెచ్.యం.సి పరిధిలో చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం, ఆల్వాల్, సనత్ నగర్, ఎల్.బి.నగర్, వరంగల్ ఆసుపత్రుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నూతన ఆసుపత్రుల అవసరాలకు మేరకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఐటీఈ / సీ శాఖలో ప్రస్తుత కార్యకలాపాలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ పెట్టుబడుల ఆకర్షణ, స్టార్టప్ ఎకోసిస్టం అభివృద్ధి, ఈ-గవర్నెన్స్ సేవల విస్తరణ, సైబర్ సెక్యూరిటీ, రాష్ట్రంలో ఉన్న 12,751 గ్రామ పంచాయతీలలో ట్గి÷బైర్ విస్తరణ పై సమీక్ష చేశారు. రాష్ట్రాన్ని ఐటీ రంగంలో మరింత పోటీగా నిలిపే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఐటీ సేవలను ప్రజలకు సులభతరంగా అందించేందుకు ఒక చిరజీబింబం÷ఔ రూపొందించాలని, మీసేవ కేంద్రాలను ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ద

రాష్ట్రంలో వీలైనంత మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ట్గి÷బైర్ విస్తరణకు తగు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మైన్స్ శాఖలో ఇసుక సరఫరా పై సాండ్ రీచ్ లలో ఏర్పాటు చేసిన సి.సి.టీవీల ఏర్పాటు, ఇటీవల కాలంలో చేపట్టిన సంస్కరణలపై అధికారులు సి.ఎస్ కు వివరించారు. భారత ఫ్యూచర్ సిటీ, టిజి ఐఐసి చేపట్టిన పనుల పురోగతి పై సి.ఎస్ సమీక్షించారు. ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ విభాగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై సి.ఎస్ సమీక్షించారు. గత మూడు రోజులుగా ఇప్పటి వరకు (13) విభాగాలను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. రాబోయే రెండు రోజులలో మిగతా విభాగాల సమీక్షకు సిద్ధమవుతున్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, నవీన్ మిట్టల్, మైన్స్ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, హెచ్ యం.డి.ఎ. కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, టిజి ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, టిజి ఎస్పిడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, టిజి ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ యం.డి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ్గ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8-7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025-2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయరంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించింది.

# మేడారం లో బైక్‌పై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి!






**మేడారం వెలుతురు జనవరి 29:**
మేడారం సాక్షిగా... అట్టహాసాల హంగులు లేవు.. కాన్వాయ్‌ల ఆర్భాటాలు లేవు.. జనం మధ్యకు వెళ్లాలనే తపన.. భక్తుల కష్టాలు స్వయంగా చూడాలనే సంకల్పం! అదే తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి మేడారం పర్యటన. గురువారం తెల్లవారు ఝాము నుంచి కార్యక్షేత్రంలోకి దిగి అందరినీ ఆశ్చర్య పరిచారు. మొన్నటి వరకు మేడారం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఆయన ఇప్పుడు మేడారం జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. గత రాత్రి గద్దె చేరిన పెద్దమ్మలను సతీసమేతంగా దర్శనం చేసుకున్న పొంగులేటి తెల్లారేసరికల్లా ఓ సేవా కార్యకర్తలా కదనరంగంలోకి దూకారు.

### కలెక్టర్‌తో కలిసి బైక్‌పై పయనం

వనదేవతలు కొలువైన మేడారంలో సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించేందుకు మంత్రి సరికొత్త పంథాను ఎంచుకున్నారు. కారు దిగి బైక్ ఎక్కారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్‌ను తన వెనుక కూర్చోబెట్టుకుని, స్వయంగా బైక్ నడుపుతూ గల్లీ గల్లీని చుట్టేశారు. ప్రోటోకాల్ గోడలు బద్ధలు కొట్టి, సామాన్యుడిలా భక్తుల చెంతకు చేరారు.జంపన్న వాగు వద్ద భక్తులకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈపర్యటనలో సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

### టీ ముచ్చట:

ప్రజా గొంతుక కోసం.. టీ కొట్టు వద్ద ఆగారు.హడావిడి పర్యటన కాదిది.. ఒక టీ కొట్టు వద్ద ఆగి, చాయ్ తాగుతూ అక్కడున్న భక్తులతో ముచ్చటించారు. ఛాయ్ వాలాతో చమత్కరించారు. "ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? సౌకర్యాలు ఎలా ఉన్నాయి?" అంటూ ఆరా తీశారు.అంతేగాకవ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో అధికారులకు అక్కడికక్కడే దిశానిర్దేశం చేశారు.

# టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ

**- తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**




**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:**
సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 5న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అందరూ ఆరోజు ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. గురువారం పీఆర్టీయూ కార్యాలయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి చావ రవి, ఎఐఎస్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్, పీఆర్టీయూ టిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి దామోదర్ రెడ్డి, ఎస్ బిక్షం గౌడ్, టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్, ఎస్టియు ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, పిటిఎ టిజి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అనిల్ కుమార్, ఎన్ తిరుపతి, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సోమయ్య, టి లింగారెడ్డి, పిటిఎ టిజి అధ్యక్షుడు కె మల్లికార్జున రెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా, టిఆర్టిఎఫ్ అధ్యక్షుడు కటకం రమేశ్, ఎఐఐటిఎ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజీబ్, ముంతాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌లపై అవాస్తవ ప్రచారాలు

**- సోషల్ మీడియా పుకార్లపై కమిషన్ సజ్జన్నార్**



**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని అదంతా ఉత్తిదే అని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇలాంటి ప్రచారాలు రావడంపై ఆయన స్పందించారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యతని పేర్కొన్నారు.

# రిపబ్లిక్ డే నాడు మోదీ అహంకారం ..రాహుల్ గాంధీ రాజకీయ పరిపక్వత

## రిపబ్లిక్ డే సందర్భంగా ప్రతిపక్ష నేతకు అవమానం, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధం



**హైదరాబాద్, వెలుతురు జనవరి 29:**
తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారికి సంప్రదాయంగా కేటాయించబడే ముందువరుస సీటును నిరాకరించడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ గారు ఉద్దేశపూర్వకంగా అవమానించారని తీవ్రంగా ఖండించారు. "ఇది సాధారణ ప్రోటోకాల్ లోపం కాదు. ఇది ప్రజాస్వామ్య సంప్రదాయాలు, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన రాజకీయ ప్రవర్తన, అలాగే బీజేపీ రాజకీయ సంస్కృతిలో చోటు చేసుకున్న ఆందోళనకరమైన మార్పుకు ప్రతీక," అని ఆమె వ్యాఖ్యానించారు. 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో, అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజాస్వామ్య సంస్థలకు, రాజ్యాంగ విలువలకు, ప్రతిపక్ష గౌరవానికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చామని, ప్రతిపక్ష నేతను ఇంత అవమానకరంగా వ్యవహరించిన దాఖలాలు ఎప్పుడూ లేవని ఆమె గుర్తుచేశారు. దీనికి భిన్నంగా, శ్రీ రాహుల్ గాంధీ గారు ఈ ఘటనపై మౌనం, గౌరవం, గాంభీర్యంతో స్పందించడం ఆయన సంస్కారం, పెంపకం, విలువల ఆధారిత నాయకత్వానికి నిదర్శనం అని డా. రేఖ పేర్కొన్నారు. "ఇది బలహీనత కాదు,సిద్ధాంతాలు, విలువలపై నిర్మితమైన బలమైన నాయకత్వానికి ప్రతిరూపం," అని ఆమె స్పష్టం చేశారు. దేశానికి అవసరమైనది విభజన, అవమానం, అహంకార రాజకీయాలు కాదు,ఐక్యత, సమన్వయం, గౌరవం, ప్రజాస్వామ్య బలపాటే లక్ష్యంగా పనిచేసే రాహుల్ గాంధీ గారి నాయకత్వం అవసరం అని ఆమె పేర్కొన్నారు.



**డా. రేఖ బోయలపల్లి**
ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

# భారత్-ఈయూ ఎఫ్‌టీఏను ప్రశంసించిన అంతర్జాతీయ మీడియా, ప్రపంచ దేశాల నాయకులు

**న్యూఢిల్లీ వెలుతురు జనవరి 29:**
భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా బలమైన, సానుకూల స్పందనలను పొందింది. అంతర్జాతీయ మీడియా, విదేశీ నేతలు, ప్రపంచ వ్యాపార ప్రముఖులు, విధాన నిపుణులు ఈ ఎఫ్‌టీఏను ప్రశంసించారు. ఆర్థికంగా, భౌగోళిక రాజకీయంగా వ్యూహాత్మకమైన ఈ చారిత్రాత్మక ఒప్పందం సరైన సమయంలో కుదిరిందన్న అభిప్రాయం వ్యక్తంమవుతోంది.




### అంతర్జాతీయ మీడియా

భారత్-ఈయూ ఎఫ్‌టీఏ పరిధిని, ఆశయాన్ని, వ్యూహాత్మక సమయాన్ని ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రస్తావించాయి. 'వాణిజ్య ఒప్పందాలన్నింటి తలమానికమైన ఈయూతో జరిగిన వాణిజ్యం ఒప్పందంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీనే అసలైన విజేత' అంటూ జేమ్స్ క్రిస్ప్ రాసిన కథనం ద్వారా 'ది టెలిగ్రాఫ్' పత్రిక ఈ ఒప్పందాన్ని అత్యంత గొప్పదిగా అభివర్ణించింది. నిజమైన వ్యూహాత్మక విజేతగా భారత్ అవతరించిందని వాదించింది. భారత్‌కు ఐరోపా సమాఖ్య చేసే ఎగుమతుల్లో 96.6 శాతంపై సుంకాలను ఈ ఒప్పందం తొలగిస్తుందని లేదా తగ్గిస్తుందని ఆ పత్రిక పేర్కొంది. అదే సమయంలో రాబోయే ఏడేళ్లలో భారతీయ వస్తువులపై 99.5 శాతం మేర సుంకాలను ఈయూ తగ్గించనున్నట్లు ప్రస్తావించింది.
సుంకాల విషయంలో ఏర్పడిన అంతరాయాలకు మధ్యస్థాయి ఆదాయ దేశాలు ఇచ్చిన ప్రతిస్పందనగా ఈ ఒప్పందాన్ని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' అభివర్ణించింది. అమెరికా వాణిజ్య విధానాల వల్ల తలెత్తిన అనిశ్చితి మధ్య తమ కూటములను భారత్, ఈయూ విస్తరించుకుంటున్న తీరును ఇది ప్రముఖంగా పేర్కొంది.
దాదాపు రెండు దశాబ్దాల చర్చల తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక కూటమిని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థను ఈ ఒప్పందం ఏకం చేస్తుందని 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రధానంగా చెప్పింది.
దీనిని చారిత్రాత్మక ఒప్పందంగా 'ది వాషింగ్టన్ పోస్ట్' పేర్కొంది. 'చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో అన్ని ఒప్పందాలకే తలమానికం అయిన ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్- ఈయూ' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది.
'అన్ని ఒప్పందాలకు తలమానికం': స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఈయూ, భారత్' అని 'ది గార్డియన్' పత్రిక పేర్కొంది.
ఇదే విధమైన శీర్షికతో 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తలమానికమైన ఒప్పందాన్ని ప్రకటించిన భారత్, ఈయూ' అని బీబీసీ నివేదించింది.
గతంలో కార్లపై 100 శాతం కంటే ఎక్కువ ఉన్న సుంకాలు 10 శాతం కంటే తక్కువకు పడిపోతాయని, వాహన విడిభాగాలపై సుంకాలు పూర్తిగా తొలగిపోనున్నట్లు పేర్కొంటూ సరఫరా వ్యవస్థ అనుసంధానం గురించి 'బ్లూమ్‌బెర్గ్' విశ్లేషించింది.
'ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుకు ప్రాతినిధ్యం వహించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్, ఐరోపా సమాఖ్య' అనే శీర్షికతో 'అసోసియేటెడ్ ప్రెస్' ఈ ఒప్పంద పరిధిని ప్రధానంగా ప్రస్తావించింది.
'అన్ని ఒప్పందాలకు తలమానికం': భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందం 27 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌ను ఎలా సృష్టిస్తుంది' అని పేర్కొంటూ 'అల్ జజీరా' కూడా ఈ ఒప్పందానికి ఉన్న స్థాయిని పేర్కొంది.
ఈ ఒప్పందాన్ని ఒక కీలకఘట్టంగా 'రాయిటర్స్' అభివర్ణించింది. 'మైలురాయి వంటి వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్న భారత్, ఈయూ- చాలా వస్తువులపై సుంకాలు భారీగా తగ్గింపు' అని వ్యాఖ్యానించింది.

### విదేశీ నాయకులు

ఐరోపాకు చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు ఈ ఒప్పందాన్ని బహిరంగంగా స్వాగతించారు.
చర్చల ముగింపును ఒక 'అత్యంత సానుకూల సంకేతం'గా జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ అభివర్ణించారు. వృద్ధి, శ్రేయస్సును పెంచడానికి దీనిని త్వరగా అమలు చేయాలని ఆయన కోరారు.
భారత్-ఈయూ ఎఫ్‌టీఏను చారిత్రాత్మకమైనదిగా, ఇరుపక్షాలు కుదుర్చుకున్న అతిపెద్ద వాణిజ్య ఒప్పందంగా ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభివర్ణించారు. ఇది ఆర్థిక, రాజకీయ సంబంధాలను గణనీయంగా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.
సహకారానికి సంబంధించిన కొత్త యుగానికి నాంది ఈ ఒప్పందం అన్న స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్.. వాణిజ్యం - భాగస్వామ్యం ద్వారా శ్రేయస్సు, పోటీతత్వం, భద్రతను ఇది బలపరుస్తుందన్నారు.
ఈ ఒప్పందం రెండు బిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే స్వేచ్ఛా వాణిజ్య మండలిని ఏర్పాటు చేస్తుందని ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ అన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచ క్రమంలో ఐరోపా దృఢత్వం కోసం ఇది ఒక ప్రధాన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ ఒప్పందానికి పూర్తి మద్దతు తెలిపిన డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లక్కే రాస్ముస్సేన్.. భౌగోళిక రాజకీయ పరిస్థితుల పరంగా ఇది అత్యంత కీలకమైనదని అన్నారు. రెండు బిలియన్ల ప్రజల ఉమ్మడి మార్కెట్‌లో మొదటగా ప్రవేశించే వారికి లభించే ప్రయోజనాన్ని ఆయన ప్రధానంగా చెప్పారు.
భారత్-ఈయూ ఒప్పందాన్ని ఒక ప్రధాన రాజకీయ ముందడుగుగా పేర్కొన్న ఫ్రాన్స్ విదేశీ వాణిజ్య, ఆర్థిక శాఖ సహాయ మంత్రి నికోలస్ ఫోరిసియర్.. 'ఇది ఇతర ఒప్పందాల వంటిది కాదు' అని వ్యాఖ్యానించారు.
ఈ ఒప్పందం భాగస్వామ్యాలను వైవిధ్యపరచుకోవాల్సిన, స్వయంప్రతిపత్తిని పెంచుకోవాల్సిన ఈయూ అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని ఐరోపా పార్లమెంట్ సభ్యుడు సాండ్రో గోజి అన్నారు. భారత్‌ను ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా పేర్కొన్న ఆయన.. భౌగోళిక రాజకీయ పరిస్థితులు, దౌత్యపరమైన కోణం నుంచి ఈ ఒప్పందం భారతీయులకూ, యూరోపియన్లకూ గొప్ప అవకాశాలను అందిస్తుందని అభిప్రాయపడ్డారు.

### వ్యాపార దిగ్గజాలు, విధాన నిపుణులు

భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఐరోపా, ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార నాయకులు ఈ ఒప్పందాన్ని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఒక గొప్ప ముందడుగుగా అభివర్ణిస్తూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
20 ఏళ్ల చర్చల తర్వాత ఈ ఎఫ్‌టీఏ కుదరటాన్ని ఒక 'గొప్ప క్షణం'గా ఎయిర్‌బస్ ఇండియా- దక్షిణాసియా ప్రెసిడెంట్-మేనేజింగ్ డైరెక్టర్, ఫెడరేషన్ ఆఫ్ యూరోపియన్ బిజినెస్ ఇన్ ఇండియా ప్రెసిడెంట్ జుర్గెన్ వెస్టర్‌మీర్ పేర్కొన్నారు. ఇది ఇరుపక్షాలకు అవకాశాలను వేగవంతం చేసే శక్తిగా పనిచేస్తుందని ఆయన అన్నారు.
దీనినొక 'అద్భుతమైన రోజు'గా ఎయిర్‌బస్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వౌటర్ వాన్ వెర్ష్ అభివర్ణించారు. 'భారత్‌లో తయారీ', సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, రక్షణ, అంతరిక్షం, అత్యాధునిక తయారీ రంగాల పట్ల ఎయిర్‌బస్ దీర్ఘకాలిక నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు.
ఈ ఒప్పందం రెండు బిలియన్ల ప్రజలను, ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతును ఏకం చేస్తుందని ఇండో-జర్మన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ జనరల్ జాన్ నోయెథర్ అన్నారు. ' స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలన్నింటికీ తలమానికం' అని ఆయన పేర్కొన్నారు.
ఫ్రాంక్ ష్లోడర్ (హేఫెలే దక్షిణాసియా కార్యనిర్వహక అధ్యక్షులు), థామస్ వోల్టర్ (క్రోన్స్ మెషినరీ ఇండియా కార్యనిర్వహక అధ్యక్షులు), లార్స్ ఎరిక్ జోహన్సన్ (ఆక్సియా జీఎంబీహెచ్ కార్యనిర్వహక ఉపాధ్యక్షులు), జాన్-ఓలోఫ్ జాక్ (స్వీడిష్ ఎంటర్‌ప్రైజ్ కాన్ఫెడరేషన్ సీఈఓ), ఫ్రెడరిక్ పెర్సన్ (బిజినెస్ యూరప్ అధ్యక్షులు) వంటి ఇతర సీనియర్ వ్యాపార ప్రతినిధులు.. ఈ ఒప్పందాన్ని నియమ ఆధారిత వాణిజ్యం, సరఫరా వ్యవస్థ దృఢత్వం, ఎస్ఎంఈ వృద్ధి, దీర్ఘకాలిక పోటీతత్వానికి బలమైన సంకేతంగా పేర్కొన్నారు.
ఈ ఒప్పందాన్ని అంతర్గతంగా పటిష్ఠమైనదిగా, వ్యూహాత్మకంగా సరైన సమయంలో కుదిరినదిగా ప్రపంచ విధాన నిపుణులు, వ్యాఖ్యాతలు అభివర్ణించారు.
ఈ ఒప్పందం ప్రపంచ జనాభాలో నాలుగో వంతును, ప్రపంచ వాణిజ్యంలో భారీ వాటానుడ. దగ్గరకు తెస్తుందని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్) సీనియర్ సలహాదారులు రిచర్డ్ రోసో వ్యాఖ్యానించారు. దీనిలో సానుకూల దృక్పథంతో పాటు ఆలోచన కూడా బలంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవల భారత్ కుదుర్చుకున్న ఎఫ్‌టీఏలు.. లోతైన, ప్రతిష్ఠాత్మకమైన వాణిజ్య హామీల వైపు స్పష్టమైన మార్పును తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.
భారత్-ఈయూ ఎఫ్‌టీఏను 'సరైన సమయంలో కుదిరిన సరైన ఒప్పందం' అని అట్లాంటిక్ కౌన్సిల్ సీనియర్ ఫెలో మైఖేల్ కుగెల్మాన్ అన్నారు. ఇది కేవలం అమెరికా సుంకాల నుంచి రక్షణ పొందడమే కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సుస్థిరం చేస్తుందని ఆయన ప్రముఖంగా చెప్పారు.

# మోదీ పాలనలో ప్రశ్నిస్తే నేరమా?

**- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు,**
**తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్‌లి**

**హైదరాబాద్, వెలుతురు జనవరి 29:**
కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రశ్నించే యువ గొంతులను అణిచివేసే ప్రమాదకర ధోరణిని అవలంబిస్తోందని, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. "నేటి భారతదేశంలో ప్రశ్నించడం నేరంగా మారుతోంది, వైఫల్యాలు మాత్రం రక్షించబడుతున్నాయి" అని ఆమె వ్యాఖ్యానించారు. యువ కార్యకర్త అశ్వమిత్ గౌతమ్ పై సాగుతున్న వేధింపులపై స్పందించిన డా. రేఖ, ఆయన తిట్టలేదని, హింసకు రెచ్చగొట్టలేదని, కేవలం నిజాలను ఆధారాలతో ప్రశ్నించడమే చేసినట్టు స్పష్టం చేశారు. "ధరల పెరుగుదలపై డేటాతో, నిరుద్యోగంపై గణాంకాలతో, కాలుష్యంపై అధికారిక నివేదికలతో, చదువు వాణిజ్యీకరణపై పాలసీ డాక్యుమెంట్లతో, హాస్పిటల్స్, రోడ్ల దుస్థితిపై ప్రభుత్వ బడ్జెట్ గణాంకాలతో ప్రభుత్వాన్ని నిలదీసినందుకే వ్యవస్థ వణికిపోయి, బెదిరింపులకు దిగింది" అని ఆమె అన్నారు. ప్రభుత్వం చూపుతున్న ఎంచుకున్న ఆగ్రహం, ద్వంద్వ వైఖరిపై డా. రేఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. లగ్జరీ కార్లలో తిరుగుతూ, కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు పొందుతున్న 10 ఏళ్ల ప్రవచనకారుడు ప్రశంసలు పొందుతుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ టీనేజర్‌పై మాత్రం కేసులు, బెదిరింపులు, వేధింపులు జరుగుతున్నాయన్నారు. "ఇది ప్రమాదకరమైన మనస్తత్వాన్ని బయటపెడుతోంది,అంధ విధేయతకు బహుమతి, విమర్శనాత్మక ఆలోచనకు శిక్ష" అని ఆమె వ్యాఖ్యానించారు.




శాస్త్రం స్థానంలో మూఢనమ్మకాలు, పండితుల స్థానంలో బాబాలు ముందుకు వస్తే పాలన 'నేషన్ బిల్డింగ్' నుంచి 'మాస్ కండిషనింగ్' వైపు జారుతుందని ఆమె హెచ్చరించారు. "ప్రజాస్వామ్యం ప్రశ్నలపై, చర్చలపై, బాధ్యతపై నిలబడుతుంది భయం, బలవంతంపై కాదు" అని స్పష్టం చేశారు. "ప్రశ్నించే పిల్లాడు దేశానికి ప్రమాదం కాదు. మౌనంగా ఉండే సమాజమే అసలు ప్రమాదం. బ్రిటిష్ పాలనను తరిమేశాం నియంతృత్వాన్ని అంగీకరించేందుకు కాదు" అని ఆమె గట్టిగా చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సూటిగా ప్రశ్నిస్తూ, "ప్రజల ప్రశ్నలకు సమాధానం చెబుతారా? లేక ప్రశ్నించిన వారినే జైలులో పెడతారా?" అని డా. రేఖ బోయలపల్లి నిలదీశారు.

# సంపాదకీయం..

## తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43




వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గు చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

## హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

**- విచారణకు దిగిన టెక్సాస్**




**న్యూయార్క్,జనవరి29( వెలుతురు):** హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు.2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ది

**- అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన అనిత**



**అనకాపల్లి,జనవరి29( వెలుతురు):**
రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు. అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్లలోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

# అడవుల్లో పుట్టిన ఆత్మకథ తెలంగాణ సంస్కృతికి

# మేడారం మహా జాతర..



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

**తెలంగాణ నేల మీద పల్లె పల్లెలో జాతరలు జరుగుతూనే ఉంటాయి. ప్రతి జాతర ఒక జీవన విధానాన్ని, ఒక విశ్వాసాన్ని, ఒక సామూహిక జ్ఞాపకాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ వాటిలో కొన్ని మాత్రమే కాలాన్ని దాటి, ప్రాంతాన్ని దాటి, జాతిని దాటి ప్రజల మనసుల్లో నిలిచిపోతాయి. అలాంటి జాతరలలో మేడారం సమ్మక్కసారలమ్మ జాతర ఒకటి కాదు, అది ఒక ప్రత్యేక అధ్యాయం. అది పండుగ మాత్రమే కాదు; అది తెలంగాణ సమాజపు ఆత్మకథ. అడవుల్లో పుట్టిన ఓ విశ్వాసం ఎలా కోట్లాది ప్రజల గుండెల్లో చోటు దక్కించుకుందో చెప్పే జీవంత సాక్ష్యం.**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మారుమూల అటవీ గ్రామం మేడారం. సాధారణ రోజుల్లో వెయ్యి మంది జనాభా కూడా లేని ఈ గ్రామం, రెండేళ్లకోసారి కోటి మందికి పైగా ప్రజలను తన ఒడిలోకి ఆహ్వానిస్తుంది. ఇది అద్భుతం కాదు, ఇది ఒక విశ్వాస విజయం. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతర, భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధిక జనసమ్మేళనం జరిగే పండుగగా నిలిచింది. ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందడమే కాక, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా మారింది.

ఈ జాతర ప్రత్యేకత దాని వైభవంలో కాదు, దాని సరళతలో ఉంది. దాని గోపురాల్లో కాదు, అడవుల్లో ఉంది. దాని శిల్పాల్లో కాదు, శ్రమలో ఉంది. దాని అర్చక వ్యవస్థలో కాదు, ప్రజల నమ్మకంలో ఉంది. మేడారంలో గుడి లేదు, గోపురం లేదు, ధ్వజస్తంభం లేదు. అర్చకులు లేరు, ఆర్జిత సేవలు లేవు. అక్కడ దేవతలు భౌతిక రూపాల్లో దర్శనమివ్వరు. నాలుగు వృత్తాకార గద్దెలు, నడుమ పాతిన కర్రలు అంతే. కానీ ఆ అమూర్త రూపాల మధ్యనే అపారమైన శక్తి, అపారమైన విశ్వాసం నిలిచి ఉంటుంది. అదే మేడారం మహత్తు.

సమ్మక్కసారలమ్మలు గిరిజన సమాజానికి మాత్రమే చెందిన దేవతలు కావు. వారు తెలంగాణ సమాజపు సార్వత్రిక చైతన్యానికి ప్రతీకలు. చరిత్రలో వారు గిరిజన మహిళా యోధురాళ్లు. కాకతీయ రాజుల అన్యాయపు పన్నుల పాలనకు ఎదురు నిలబడి, ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరనారులు. ఆయుధాలు లేకుండానే అధికారాన్ని ప్రశ్నించిన ధైర్యానికి ప్రతిరూపాలు. రాజ్యాధికారానికి ఎదురు నిలబడటం అంటే కేవలం యుద్ధం చేయడం కాదు; అది ప్రజల పక్షాన నిలబడటం. ఆ స్ఫూర్తే సమ్మక్కసారలమ్మల గాథల్లో కనిపిస్తుంది.

జనశ్రుతుల్లో సమ్మక్కను వనదేవతగా, సారలమ్మను ఆమె అడుగుజాడల్లో నడిచిన ధీరవనితగా చెబుతారు. వారు కోయ పాలకులని, కాకతీయులకు సామంతులని, కప్పం కట్టలేక ప్రజల కోసం యుద్ధం చేసి ప్రాణత్యాగం చేశారనీ కథలు వినిపిస్తాయి. మరోవైపు వారు పుట్టు దేవతలని, చల్లని తల్లులని, కోరిన కోర్కెలు తీర్చే దైవాలని ఆదివాసీలు కథలుగా చెబుతారు. చరిత్రపురాణం, యథార్థవిశ్వాసం ఇక్కడ విడదీయలేని విధంగా కలిసిపోయాయి. అదే మేడారం ప్రత్యేకత. ఇక్కడ దేవతలు చరిత్ర నుంచి పుట్టాయి, చరిత్ర దేవతలుగా మారింది.

ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర గిరిజన సంప్రదాయ రీతుల్లోనే సాగుతుంది. కన్నెపల్లి నుంచి సారలమ్మను, చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చే ఘట్టాలు మేడారం ఆత్మ. ఆ ఘట్టాలు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు సాగుతాయి. ఆ మూడు గంటల వ్యవధిలో మేడారం అటవీప్రాంతం భక్తిపారవశ్యపు శిఖరాగ్రానికి చేరుతుంది. నిండు పౌర్ణమి వెలుగులో గద్దెలపై తల్లులు కొలువుదీరిన క్షణం అది మాటల్లో చెప్పలేని అనుభూతి. అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఒకే భావోద్వేగం కట్టిపడేస్తుంది.

జంపన్నవాగులో పుణ్యస్నానం చేసి, గద్దెల వద్దకు వచ్చి 'సల్లంగ సూడు సమ్మక్క తల్లీ' అని రెండు చేతులెత్తి ప్రార్థించడమే మొక్కు. అక్కడ డబ్బు మాట్లాడదు. హోదా పనిచేయదు. రాజకీయాలు ప్రవేశించవు. అక్కడ భక్తుడు మాత్రమే ఉంటాడు. అతని నమ్మకం మాత్రమే ఉంటుంది. బెల్లం సమర్పణ, ప్రసాదాలు ఇవన్నీ సంప్రదాయంలో భాగం. బంగారం లాంటి విలువైన వస్తువు కాదు; తీపి బెల్లమే తల్లులకు ఇష్టమనే భావన ఈ జాతరలోని తత్వం. తీపి అంటే మనసు తీపి కావాలి అనే సంకేతం అది.

మేడారం జాతరలో కనిపించే రక్తాభిషేకాలు, కోళ్లూ యాటలూ తలలు తెంచే దృశ్యాలు ఆధునిక సమాజానికి కొంత అసౌకర్యంగా అనిపించవచ్చు. కానీ అవి గిరిజన సంస్కృతిలో భాగం. అవి ఆచారాల వెనుక ఉన్న నమ్మకాన్ని అర్థం చేసుకోకుండా విమర్శించడం సరికాదు. ఆ ఆచారాల్లోనే వారి జీవన విధానం, వారి ప్రకృతితో ఉన్న అనుబంధం దాగి ఉంది. శివసత్తులు శిగాలూగుతూ అపర వనదేవతలై వీరంగం మాడే దృశ్యాలు అవి మేడారాన్ని ఒక రహస్య జగత్తుగా మార్చుతాయి.

ఈ జాతరలో మరో ముఖ్యమైన అంశం



మహిళా శక్తి. భారతదేశపు మతపరమైన పండుగల్లో చాలా చోట్ల పురుష దేవతల ఆధిపత్యం కనిపిస్తుంది. కానీ మేడారం జాతరలో కేంద్ర బిందువులో మహిళా దేవతలే. సమ్మక్కసారలమ్మలు కేవలం దైవాలు కాదు; వారు మహిళా వీరత్వానికి, ధైర్యానికి, నాయకత్వానికి ప్రతీకలు. సమాజంలో మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడే ధోరణికి ఈ జాతర ఒక సవాల్. అడవుల్లో పుట్టిన ఈ గాథ, నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాసంగికం.

మేడారం జాతర గిరిజనుల ఐక్యతకు ప్రతీక. భిన్న రాష్ట్రాల నుంచి, భిన్న భాషల నుంచి, భిన్న కులాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. కానీ అక్కడ వారు ఒకే గుర్తింపుతో ఉంటారు భక్తులు. ఈ సమానత్వ భావన మేడారం యొక్క అసలు సందేశం. సమాజంలో విభజనలు ఎంత ఉన్నా, విశ్వాసం దగ్గర అందరూ సమానమేనని ఈ జాతర చెబుతుంది.

కాలక్రమంలో మేడారం జాతర చుట్టూ అనేక కొత్త కథనాలు, వ్యాఖ్యానాలు పుట్టుకొచ్చాయి. రాజకీయాలు కూడా ప్రవేశించాయి. మౌలిక వసతులు పెరిగాయి. రోడ్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు మెరుగయ్యాయి. ఇవన్నీ అవసరమే. కానీ ఈ అభివృద్ధి పేరుతో మేడారం ఆత్మను కోల్పోకూడదు. వాణిజ్యీకరణ, ఆర్భాటం, అతి ఆధునికత ఇవి మేడారం స్వచ్ఛతను దెబ్బతీయకూడదు. గుడి లేని దేవతల గొప్పతనం, అర్చకులు లేని పూజల విశిష్టత ఇవే మేడారం ప్రాణం.

మేడారం జాతరను ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు. ప్రతి సారి ఏదో ఒక కొత్త అనుభూతి, కొత్త భావోద్వేగం మనసును తాకుతుంది. అది ఒక పండుగ మాత్రమే కాదు; అది ప్రకృతిలోకి ప్రయాణం. అడవులతో, కొండలతో, మనుషులతో ఒక తాదాత్మ్యత. అక్కడ ఏదో మహత్తు ఉంది. అది కనిపించదు, కానీ అనుభూతిలోకి వస్తుంది.

సమ్మక్కసారలమ్మలు భక్త కోటి గుండెల్లో దైవాలుగా వెలుగొందుతున్నారు. కోరిన కోర్కెల్ని తీర్చే శక్తులుగా మాత్రమే కాదు, అన్యాయానికి ఎదురు నిలిచే ధైర్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. ఉద్యమాలకు, పోరాటాలకు స్ఫూర్తి ప్రదాతలుగా మారుతున్నారు. వారి గాథలు తరతరాలకు ఒక సందేశం ఇస్తున్నాయి అధికారానికి ఎదురు నిలవడం పాపం కాదు, ప్రజల పక్షాన నిలబడటం ధర్మం.

తెలంగాణ సంస్కృతిలో మేడారం ఒక నిలువెత్తు ప్రతీక. మూలవాసుల అస్తిత్వానికి పతాక చిహ్నం. ప్రకృతితో పెనవేసుకున్న జీవన విధానానికి సంకేతం. ఈ జాతరను కేవలం ఆధ్యాత్మిక కోణంలో మాత్రమే చూడడం తక్కువ. ఇది సామాజిక చైతన్యానికి, చరిత్ర స్మృతికి, సాంస్కృతిక గర్వానికి ప్రతిరూపం. మేడారం జాతర రెండేళ్లకోసారి జరిగే పండుగ మాత్రమే కాదు; అది తెలంగాణ నేల మాట్లాడే భాష. అడవులు చెప్పే కథ. ప్రజలు మోసుకొచ్చే నమ్మకం.

కాలం మారుతున్నా, సమాజం మారుతున్నా, మేడారం జాతర నిలిచే ఉంటుంది. ఎందుకంటే అది రాళ్లపై కట్టిన నిర్మాణం కాదు,సమ్మక్కసారక్కలు కేవలం దేవతలే కాదు, సామాజిక న్యాయం, మహిళా శక్తి, ప్రజల పోరాటానికి చిహ్నాలు. వారి గాథలు తరతరాలకు ధైర్యాన్ని నింపుతూ, "అన్యాయానికి ఎదురు నిలవాలి" అనే సందేశాన్ని అందిస్తున్నాయి.

ఆ దేవాలయం ఉన్నంత కాలం సమ్మక్కసారలమ్మలు జీవిస్తూనే ఉంటారు. తెలంగాణ సంస్కృతిలో చిరస్థాయిగా నిలిచిపోతారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వండి

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:** ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాలని కోరుతూ టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని ఇప్పుడు హడావుడిగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తూ బీసీలకు అన్యాయం చేయవద్దని అన్నారు. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వడం వీలు కాకపోతే పార్టీ తరపున బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయిస్తామని గతంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తీరా ఎన్నికల జరుగుతున్న సందర్భంగా ఆ ప్రస్తావన గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ముత్యం గౌడ్,బహుజన విద్యార్థి సమితి రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్,బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

## తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ గా బీసీనే ఎన్నుకోవాలి

**- బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:** జనాభాలో అత్యధిక శాతం ఉన్నటువంటి బీసీలకు న్యాయం జరగాలంటే తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ గా బీసీనే ఎన్నుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈనెల 30న జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీలు బార్ కౌన్సిల్ మెంబర్లు అత్యధికంగా గెలిచి అగ్రవర్ణాల ఆధిపత్యానికి చర్మగీతం పాడాలన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎప్పుడు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు చైర్మన్ గా అవుతున్నారని ఈసారి బీసీ చైర్మన్ గా గెలవాలని బీసీ వాదాన్ని గెలిపించాలన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి - ఆర్ కృష్ణయ్య



**బషీర్ బాగ్ వెలుతురు 29 జనవరి :**
రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తెలంగాణ బీసీ జాక్ చైర్మన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ పై కోర్ట్ లో కేసు పెండింగ్ లో ఉన్నప్పటికీ మునిసిపల్ ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీ అమలు చేయకపోతే మిలిటెంట్ తరహాలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ 15 బీసీ సంఘాల సమావేశం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... గత మున్సిపల్ ఎన్నికల్లో 34 శాతం అమలు చేసి, ఇప్పుడు దాన్ని 28 శాతానికి తగ్గించడం బీసీలను రాజకీయంగా అణచివేయడమేనని విమర్శించారు. కోర్టు తీర్పు రాకముందే ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని, అనేక నిరసనలు, దీక్షలు చేసినప్పటికీ సీఎం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నేతలు గుజ్జ సత్యం,నీలా వెంకటేష్ రాజేందర్, అనంతయ్య, రాందేవ్ మోదీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు

**- పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



**హైదరాబాద్, వెలుతురు జనవరి 29:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ నాగోల్ రాక్ టౌన్ కాలనీలోని పవన్ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకుడు సామ్రాట్ గుప్తా కుమారుడు తర్షిత్ తేజ ను ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తర్షిత్ తేజ ఆరోగ్య పరిస్థితిని, రోడ్డు ప్రమాదం జరిగిన తీరును సామ్రాట్ ను అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తర్షిత్ తేజ తన బంధువులతో కారులో వెళుతుండగా లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తర్షిత్ తేజ కుడికాలు, కుడి చేయి విరిగాయి. పవన్ సాయి ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో శుక్రవారం సర్జరీ చేయనున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య సామ్రాట్ కు అతని భార్యకు ధైర్యం చెప్పి మందుల ఖర్చుల కోసం ఐదు వేలు సహాయం చేశారు.

## 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా అక్కి శ్రీనివాస్ గౌడ్ నామినేషన్



**వనపర్తి, వెలుతురు ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ నుండి, 9వ వార్డుకు,నామినేషన్ దాఖలు నామినేషన్ వేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ గురువారం మధ్యాహ్నం పెబ్బేరు మున్సిపాల్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి, నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి పనిచేస్తూ, పెబ్బేరు గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు మూడుసార్లు వార్డ్ మెంబర్ గా ఒకసారి సతీమణి అక్కి సుశీల సర్పంచ్ గా, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా,అంచెలంచలుగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేస్తూ, నేడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనా రెడ్డి మరియు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వీళ్ళందరి ఆశీస్సులతో, 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా,నేడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది అని తెలిపారు. 9వ వార్డులో ఉన్న సమస్యలను, స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ,జిల్లా పార్టీ అధ్యక్షుడు గార్ల సహకారంతో,మంజూరు చేయించి,వార్డ్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు ప్రజల మధ్య పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలు ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన 9వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఓసీలకు తీరని అన్యాయం జరుగుతుందని పోలోడి రామారావు ధ్వజమెత్తారు



**బషీర్ బాగ్ వెలుతురు 29 జనవరి :**
ఓటుబ్యాంకు రాజకీయాలతో మున్సిపల్ వార్డు రిజర్వేషన్లలో ఓసి లకు తీవ్ర అన్యాయం... ఫిబ్రవరి 23న ఢిల్లీ లో జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా. ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారు రిజర్వేషన్ల లేమి కారణంగా అటు సంక్షేమ పథకాల ఫలాలు, ఇటు రాజకీయ పదవులు పొందలేకపోతున్నారని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కులగణన లో కులగనన..సమగ్ర చర్చ రౌండ్ టేబుల్ సమావేశానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ ఓసి ల జనాభా 21.5శాతం అందగా అందులో పటాన్లు,సయ్యద్ లు ఉన్నారని, రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా ఓసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలిపారు.ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం ఎదుటివారి ఆర్థిక, అంగ బలం ముందు ఓసి అభ్యర్థులు సరితూగ లేక జనరల్ స్థానాల్లో కనీసం 50శాతం సీట్లు కూడా గెలుచుకోలేక పోయారని విచారం వ్యక్తం చేశారు.ఓటుబ్యాంకు రాజకీయాలతో ఓసిలకు నేటికీ తీవ్ర అన్యాయం జరుగుతున్నదని అన్నారు.నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలకు త్వరలో జరగనున్న ఎన్నికల వార్డు రిజర్వేషన్లలో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.మున్సిపల్ రిజర్వేషన్లలో ఓసి లను అణగ దొక్కాలనే పాలకుల బ్యూరో క్రాట్ల కుట్ర స్పష్టంగా బయట పడిందన్నారు.ఓసి ల జనాభా 80 శాతం ఉన్న వార్డుల, డివిజన్లుఎస్సీ ఎస్టీ, బీసీ లకు రిజర్వు కాగా, ఎస్సీ ఎస్టీ బీసీ లు 79 నుంచి 88 శాతం ఉన్న ప్రాంతాలను జనరల్ కేటగిరీలో చేర్చడం పాలకుల బ్యూరో క్రాట్ల కుట్రకు నిదర్శనం అన్నారు

## సేవా కార్యక్రమాలతో స్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యం జయంతి ఘన నిర్వహణ





**కుషాయిగూడ, జనవరి 29 (వెలుతురు):**
ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ మన్నె సుబ్రహ్మణ్యం 57వ జయంతి వేడుకలను గురువారం కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలోని క్యాంటీన్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.శ్రీ నందమూరి తారక రామారావు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో డాక్టర్, ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, చర్లపల్లి ఐలా చైర్మన్ డీఎస్ రెడ్డి, సీఐఏ చైర్మన్ గోవింద్ రెడ్డి, మాజీ చైర్మన్ రోషి రెడ్డి పాల్గొన్నారు.అలాగే మన్నె సుబ్రహ్మణ్యం మిత్ర మండలి సభ్యులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కొత్త రామారావు, టీజీకే మూర్తి, పాపారావు, వాసు, దంతం చంద్రశేఖర్, ఎన్.వి.సత్యనారాయణ, నాగ మురళి, నాగ భైరవ సాంబశివరావులతో పాటు కుటుంబ సభ్యులు నాగ పనీంద్ర, ప్రగతి, రతన్, వెంకటేశ్వరరావు, నీరుకొండ సతీష్ బాబు,గడ్డమీది రాములు యాదవ్, ఎం. శివానంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, స్నేహితులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పటేల్ చెరువుతండాలో జరిగే యాపరాళ్ళ హనుమాన్ జాతరకు రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానించిన పటేల్ చెరువుతండా గ్రామసర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మిలక్ష్మణ్ నాయక్

**మంచాల వెలుతురు జనవరి 29:**
మంచాల మండలం పటేల్ చెరువుతండాలో ఫిబ్రవరి 1వతేదీ నుండి 3వ తేదీ వరకు జరిగే యా పరాళ్ళ హనుమాన్ జాతరకు రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివా సానికి తండా వాసులతో కలిసివెళ్లి హనుమాన్ జాతరకు రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మ ల్ రెడ్డి రంగారెడ్డిని ఆహ్వానించిన పటేల్ చెరువుతండాగ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నా యక్ వార్డు సభ్యులు ఈ సందర్భంగా పటేల్ చెరువు తండాకు చెందిన బీజేపీ పార్టీ యువ నా యకుడు మెగావత్ బద్దు నాయక్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిసమక్షంలో కాంగ్రె స్ పార్టీలో చేరారు సందర్భంగా బద్దు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంచేస్తున్న అ భివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరాను అని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు





ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిజెపి యువనాయకుడు మెగావత్ బద్దు నాయక్

## మానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానికి క్రీడలు దోహదం

**- మంచాల పోలీస్ స్టేషన్ సీఐ మధు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**





**మంచాల వెలుతురు జనవరి 29:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ చీమర్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు కాంగ్రెస్ పార్టీ నాయకు డు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హాజరై క్రీడలు ప్రారంభించారు ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీర కఆరోగ్యం క్రమశిక్షణ నాయకత్వక్షణాలు పెరుగుతాయని యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా క్రీడల్లో విద్యలో రాణిం చి తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురా వా లని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇ బ్ర హీంపట్నం మార్కెట్ కమిటీ డైరె క్టర్ సాతిరి ఎల్లేష్ వార్డు మెంబర్లు ఎండీ ఇమ్రాన్ అనంగల్ల జగన్నాథం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యద ర్శులు నూకం బాలరాజు ముదిరాజ్ చిందంశ్రీశైలం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి నాయకులు చీమల జంగయ్య మంద రవీందర్ రెడ్డి గుడిమల్ల చంద్రయ్య మారసురేష్ అంతటి రాజు గౌడ్ వెదిరే రమణారెడ్డి రావుల భాషయ్య ఎన్నిదుల సురేష్ మానిపా టి వెంకటేష్ రా వుల మహేష్ రావుల రాఘవ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార ల క్ష్మణ్ వస్పరి కుమార్ దాస రమోని అశోక్ ఆమంచ జగన్ భాస్కర్ రైనా జిలమోని శ్రీనివాస్ చెన మోని శంకర్ పాండాల శ్రీనివాస్ మాణిపాటి బుగ్గరాములు పూజరి ప్రభాకర్ ఆర్ల శ్రీకాంత్ ఎండి అశ్రఫ్ నూకం మల్లేష్ ఆర్ల బీరుమల్లేష్ ఆడెపు మధు దండ వెంకన్న అంతటి కృష్ణ ఎన్నిదుల మధు మారగోని శివ గౌరిగే కృష్ణ గుడ్డిమల్ల గిరిప్రసాద్ తవిటి యాదగిరి దూసరి రాజు పంబాల శివ కుమార్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ.ఖాదర్ గార్లు టి.జి.వో సిటీ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు గారిని పూల గుచ్ఛము శాలువాతో సన్మానించి టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ డైరీ 2026ను అందజేశారు.

**హైదరాబాద్ వెలుతురు జనవరి 29:**

## జగద్గిరిగుట్ట సీఐ బి. వెంకటేశం ను సత్కరించిన జనం పల్లి పురేందర్ రెడ్డి




**కూకట్ పల్లి జనవరి 29 వెలుతురు:**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశం ని సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశం మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకం ఉంచి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, జగద్గిరిగుట్ట ప్రాంతంలో పోలీసులు సమర్థంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందిస్తున్నారని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారుల పాత్ర ప్రశంస నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు జీ. నర్సింగ్ రావు, ఎస్. శ్రీధర్ రావు, జి. ప్రసాద్, గణేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ మున్సిపాలిటీ 14వ వార్డు అభివృద్ధే లక్ష్యం

**- వస్పుల సాయిలు**




**అమనగల్ వెలుతురు జనవరి 29:**
అమనగల్ మున్సిపాలిటీ 14వ వార్డు సమగ్ర అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ బలపరిచిన అభ్యర్థి వస్పుల సాయిలు తెలిపారు. గురువారం ఆయన అధికారికంగా తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వస్పుల సాయిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని అభివృద్ధిసంక్షేమం అనే రెండు దారుల్లో సమతుల్యంగా ముందుకు నడిపించిన నాయకుడని అన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో 14వ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, తాగునీటి ఇబ్బందుల నివారణతో పాటు పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపు సాధించి, 14వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని వస్పుల సాయిలు ధీమా వ్యక్తం చేశారు.

## సర్పంచి గర్దాస్ విక్రమ్ సన్మానించిన పూర్వ విద్యార్థులు 1977- 78 బ్యాచ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 29:**
గ్రామం ఇంద్రపాల్ నగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ని సన్మానించిన పూర్వవిద్యార్థులు : 1977-78 బ్యాచ్ కి చెందిన పూర్వవిద్యార్థి గర్దాస్ దామోదర్ కుమారుడు గర్దాస్ విక్రమ్ గ్రామసర్పంచ్ గా గెలిచిన ఆనందం లో మల్లం ఆగయ్య , మందడి విద్యాసాగర్ రెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు శివగల్ల నర్సింహా ,రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీ పాద చంద్రశేఖర్, ఆమినొద్దిన్ , నల్ల గోపాల్, గర్దాస్(చింతకింది) దామోదర్ సన్మానం చేసి అభినందనలు తెలియచేశారు.

## వెలుతురు పత్రిక క్యాలండర్ ఆవిష్కరించిన తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్ రావు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 29:**
నార్కట్ పల్లి లో గురువారం రోజు మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్ రావు వెలుతురు తెలుగు దినపత్రిక 2026 క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్న . వెలుతురు పత్రిక ప్రజల మన్ననలు పొందిందని . నిజం నిర్భయంగా రాసే పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెలుతురు రిపోర్టర్ లింగాల ముత్తయ్య మాదాసు నర్సింహ పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చొల్లేటి వెంకటాచారి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 29:**
నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొల్లేటి వెంకటాచారి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కుకోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పరిస్థితి తెలుసుకొని ఆ కుటుంబానికి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం పంపిన రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి అనుచరులు నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకటరెడ్డి,, మాజీ ఎంపీటీసీలు కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బొడిగె నరసింహ, సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి,కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య,కల్లూరి నర్సింహ్ మోదుగు శేఖర్ రెడ్డి,విశ్వనాధుల లక్ష్మి నారాయణ వార్డ్ మెంబర్లు బొడిగె మౌనిక స్వామి, సోమనబోయిన నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మ కు సంతాపం తెలిపిన శాసనమండలి చైర్మన్ - గుత్తా సుఖేందర్ రెడ్డి

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 29:**



చిట్యాల పట్టణానికి చెందిన రంగా వెంకన్న మాతృమూర్తి రంగా వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో ఐజజ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ' ప్రజా బాట' తో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 29:**



విద్యుత్ సమస్యల పరిష్కారం కు ప్రజాబాట కార్యక్రమం ను ప్రవేశపెట్టారని నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలో గ్రామపంచాయితీ లో గురువారం రోజు విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం ను నిర్వహించారు. పలు సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలి అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. దీని వలన ప్రతీ ఇంట్లో విద్యుత్ వెలుగులు వస్తున్నాయని అన్నారు. ప్రజాబాట కార్యక్రమం ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ ఈఓ సుబానోద్దీన్ విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల విముక్తి కొరకై రథయాత్ర ప్రారంభం

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 29:**
నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం లో గురువారం గ్రామ ప్రజలతో జరిగిన సమావేశంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పనస సరోజ-వెంకటయ్య కోరారు . ఈ సందర్భంగా ఏపీ లింగోటం గ్రామంలో బాల్య వివాహాల విముక్తి రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొరవి శంకరయ్య వార్డు సభ్యులు మరియు ఈఓ సైదిరెడ్డి ఐసిడిఎస్ సూపర్ వైజర్ అంజమ్మ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ గ్రామ పెద్దలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల క్రీడా సంబరాలు

**- 30, 31 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు.**



**గుండాల, జనవరి 29 (వెలుతురు):**
సీఎం కప్2026 కార్యక్రమంలో భాగంగా గుండాల మండలంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 30, 31 తేదీల్లో గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) చండీరాణి తెలిపారు.వివిధ క్లస్టర్లలో విజయం సాధించిన క్రీడాకారుల కోసం నిర్వహించనున్న ఈ పోటీల్లో వాలీబాల్ (యు/18 బాలురు, బాలికలు), కబడ్డీ (సీనియర్స్85 కిలోలు, 75 కిలోలు పురుషులు, మహిళలు), ఖో-ఖో (సీనియర్స్), అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.గుండాల, పెద్దపడిశాల, సీతారాంపురం, వెల్మజాల, సుద్దాల క్లస్టర్ల ఇన్చార్జీలు తమ తమ క్రీడా జట్లను సకాలంలో హాజరు పరచాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మండల స్థాయికి ఆన్లైన్లో నమోదు చేసుకున్న క్రీడాకారులు మాత్రమే ఈ పోటీలకు అర్హులని అధికారులు స్పష్టం చేశారు.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

## పలివెల గ్రామంలో తెలుగు టీచర్ నియమించాలి

**- బీసీ యువజన సంఘం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా**






**మునుగోడు వెలుతురు జనవరి 29:**
మునుగోడు మండలం పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు నెలల నుండి తెలుగు టీచర్ లేకపోవడం వలన ధర్నా చేస్తూ ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గోపగోని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత మూడు నెలలుగా తెలుగు టీచర్ లేకపోవడం వలన విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు అదేవిధంగా డీఈవో బిక్షపతి గారిని పలుమార్లు కలిసి విన్నపించిన నిమ్మకు నీరెత్తినట్టుగా విద్యార్థులతో చెలగాటమాడుతున్న డివో గారు కనీస స్పందన కూడా కరువైపోయిందని వారన్నారు అదేవిధంగా తెలుగు టీచర్ తొందరగా నియమించాలని అదేవిధంగా విద్యార్థులకు ఎగ్జామ్స్ దగ్గర పడుతుండడంతో ఎవరికి చెప్పుకోలేని దీన స్థితిలో ఉన్నారని తొందరగా స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తెలుగు టీచర్ నియమించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు మరియు ఎంఈఓ గారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు మూడు గంటల పాటు హెడ్మాస్టర్ రూమ్లో నిర్బంధం చేసి నిరసన వ్యక్తపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షుడు గోసుకొండ మల్లేష్ సిపిఐ గ్రామ కార్యదర్శి ఆనగంటి నరసింహ గ్రామ పెద్దలు నాయకులు మాధగోని మల్లయ్య దాడి జితేందర్ రెడ్డి కొండూరు మల్లికార్జున్ వరికుప్పల శంకర్ పంతంగి గోపాలు గజ్జల నాగరాజు నాతీ రమేష్ జెట్టి మల్లయ్య గోసుకొండ రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శాలివాహన క్యాలెండర్ ఆవిష్కరణ.శాలివాహన యూత్ కన్వినర్ ఏరుకొండ రవితేజ

**మునుగోడు జనవరి 29 వెలుతురు:**
మునుగోడు మండలం పలివెల గ్రామంలో మునుగోడు నియోజకవర్గం శాలివాహన యూత్ కన్వీనర్ ఏడుకొండ రవితేజ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు అజిత్, నర్సింహ్, వెంకన్న, శంకర్ శాలివాన సభ్యులు పర్వతాలు, అంజయ్య, రాములు, యాదయ్య, సత్తయ్య, లింగయ్య పాల్గొనడం జరిగింది



## శాలివాహన సంఘము నూతన కమిటీ ఎన్నిక



**మునుగోడు జనవరి 29 వెలుతురు:**
మునుగోడు మండలం లో పలివెల గ్రామం లో మునుగోడు మండల కన్వీనర్ భూపాల్ ఆధ్వర్యంలో పలివెల నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా చిలువేరు సత్తయ్య ఉపాధ్యక్షుడిగా కోర్పోల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా చిలువేరు నరసింహ కొర్పోల్ పర్వతాలు సాయి అజిత్ రాములు లింగయ్య అంజయ్య చిలువేరి నరసింహ సత్తయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఏర్కొండ రవితేజ మండల కో కన్వీనర్ సైదులు, కొరుపోలు అశోక్,వెంకన్న తదితరులు సంఘ అభివృద్ధికి పాల్పడాలని కోరారు

## చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ కోసం భారీ ఎత్తున నామినేషన్లు వేసిన బిజెపి అభ్యర్థులు..





**చౌటుప్పల్ వెలుతురు జనవరి 29:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున మున్సిపల్ 20 వార్డుల గాను 2 వ వార్డు అభ్యర్థిగా పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య 3 వ వార్డు అభ్యర్థిగా రమణ గోని దీపిక శంకరయ్య 4 వ వార్డు ఊదరి శంకర్ 6 వ వార్డు ఆలే శ్రీలత పదవ వార్డు మసనం సంగీత 11వ వార్డు పోలోజు శ్రీధర్ బాబు 12వ వార్డు గుండ్ల శివ 14వ వార్డు మార్గం శివ యాదవ్ 18వ వార్డు బుడ్డ సురేష్ 19వ వార్డు రమణ గోని శంకరయ్య లు భారీ సంఖ్యలో ప్రజలతో కలిపి ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఆంజనేయ స్వామికి పూజలు చేసి అక్కడి నుండి పెద్ద ఎత్తున ప్రజల తోటి ర్యాలీగా బయలుదేరి చౌటుప్పల రామాలయం లోని శ్రీరాముడు ఆశీస్సులు తీసుకొని సుమారు 500 మంది మహిళా కార్యకర్తలతో 200 మంది కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేశారు. వివిధ వార్డుల్లో బిజెపి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ పిల్ల బుచ్చయ్య పిల్ల అంజమ్మ దాసోజు బిక్షమాచారి కాసుల వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య యాదవ్ తడక సురేఖ గోశిక నీరజ కూసుకుంట్ల అండాలు తాళ్ల సింగారం మాజీ సర్పంచు మారుపాక నరసింహ లింగోజిగూడెం మాజీ సర్పంచ్ ఎర్రగోని నరసింహ మున్సిపల్ నాయకులు వనం ధనంజయ ఊదరి రంగయ్య





ఎర్ర నరసింహ బొడ్డు మల్లేశం ఊదరి శారద ఎడ్ల మహేశ్వర్ రెడ్డి పోలపల్లి ముత్తయ్య తూర్పునూరి నరసింహ మరియు పుర ప్రముఖులు మహిళా మణులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కోహీర్ మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**జహీరాబాద్ వెలుతురు జనవరి 29:**
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలానికి సంబంధించిన 202526 విద్యా సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను మండల విద్యాశాఖాధికారి మొహమ్మద్ జాకిర్ హుస్సేన్ పిచ్చరగాడి జెడ్పీ హైస్కూల్లో అధికారికంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి జాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ, ఆటలు, క్రీడలు మానసిక ఆరోగ్యం, శారీరక దృఢత్వం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరగడంలో క్రీడలు దోహదపడతాయని అన్నారు. చదువుతో




పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలను ఫిజికల్ డైరెక్టర్లు జలజ, సురేఖ, అబ్దుల్ ముజీబ్ సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు గురు లింగయ్య,



ఉపాధ్యాయురాలు పద్మయ, ఇతర ఉపాధ్యాయులు, యువజన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నర్సరీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో రాములు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 29:**
కొత్తగూడెం గ్రామ నందు నర్సరీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అయన వెంట ఎంపీవో రావుఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బోధనలో నాణ్యత పెంచాలి డీఈవో కె. సత్యనారాయణ



**గుండాల, జనవరి 29 (వెలుతురు):**
గుండాల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి సముదాయ సమావేశాన్ని జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. సీ గ్రేడ్ విద్యార్థులను ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ఏడాది ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడం భాషా ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అగ్గి రాములు, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో



**గుండాల, జనవరి 29 (వెలుతురు):**
గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆరో తరగతి విద్యార్థుల తరగతిని సందర్శించి చదివించారు. ఉదయం లౌడ్ రీడింగ్, క్రమమైన హాజరు, సోషల్ మీడియా దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, హెడ్మాస్టర్ గంధం చంద్రకళ, సీఆర్పీ దేవనబోయిన లింగయ్య పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

**చౌటుప్పల్ వెలుతురు జనవరి 29:**




చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచిన సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, బచ్చెనగోని గాలయ్యలు ప్రజలను కోరారు. గురువారం స్థానిక పురపాలక కార్యాలయంలో 4 వ వార్డుకు -దాసరి కృష్ణ 7వ వార్డుకు పగిల్ల లావణ్య మోహన్ రెడ్డి 16 వ వార్డుకు బద్దుల కలమ్మ సుధాకర్ 20 వ వార్డుకు ఉడుత రామలింగశీ నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మున్సిపాలిటీ కమిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు కొండూరి వేంకటేష్, దాసరి అంజయ్య, నీళ్ళ బిక్షపతి, టంగుటూరు రాములు, దర్శన్, బోయ మంకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను సాధించిన జాతిపితకు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

**- బిఆర్ఎస్ పార్టీ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్**



**మంచాల వెలుతురు జనవరి 29:**
మంచాల మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ మంచాలు మండల ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ తెలంగాణే లేకపోతే మీరు ఇప్పుడు అనుభవిస్తున్న పదవులు ఎక్కడివి స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించితెలంగాణ ప్రజలు గ ర్వం చేలా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారికి నోటీసులు పం పడం ప్రజాస్వామ్యానికి మచ్చతేవడమేప్రజలు మీకు అధికారం ఇచ్చింది కే సీఆర్ గారి కంటే మెరుగైన పాలన అందిస్తారని ఆశతో గాని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను వేధించడానికి నోటీసులు విచారణల పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు కాదు అధికారం ఎవ రికీ శాశ్వతం కాదు చరిత్ర మాత్రం తప్పును ఎప్పటికీ క్షమించదుతెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారు కేసీఆర్ గుండెల్లో తెలంగాణ ప్రజలే ఉంటారు ఈకార్యక్రమంలో మంచాల వ్య వసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బహ దూర్ నాయక్ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ దండేటికార్ రవి బొడ్లమోని యాదయ్య నారి యాదయ్య నూతనగంటి శేఖర్ వనపర్తి బద్రీనాథ్ గుప్తా గంట విజయ్ పూజారి బిక్షపతి కసరమోని మహేం దర్ నల్లప్రభాకర్ ప్రవీణ్ ప్రశాంత్ యాదవ్ కొత్తపల్లి సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటాం

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 29:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాకార్యాలయం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారు లసమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చేందుకు అన్ని రకాల చర్యలు తీ సుకో వడం జరుగు తుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపా రు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ లో భాగంగా జిల్లాలో ని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూముల ను ఏర్పాటు చేయడం జ రిగినదని ఎన్నికలకుసంబంధించిన సమాచా రం,ఎన్నికల ప్రవర్తన ని యమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని ఈ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బంది అందుబా టులో ఉంటారని,పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు-2026కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీనెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.వివరాలు1. ఆమన్ గల్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032305567,2. చేవెళ్ల కంట్రోల్ రూమ్ నెంబర్ 9493321468.3. ఇబ్రహీంపట్నం కంట్రోల్ రూమ్ నెంబర్ : 9032123 653,4. మొయినాబాద్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 7661097839,5. షాద్ నగర్ కంట్రోల్ రూమ్ నెంబ ర్ : 9182403236,6. శంకర్ పల్లి కంట్రోల్ రూమ్ నెంబర్ : 7 3 8 6 7 5 5646 టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన స్థానిక అదనపు కలెక్టర్ మధుమోహన్,విక్టర్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 29**
మీడియా సెంటర్ ను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ కామారెడ్డి జిల్లా ఐడీఓసీ భవనంలోని 21వ గది నంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (వీజవీజ) మీడియా కేంద్రాన్ని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోజువారీ వివిధ దినపత్రికలు,చానళ్లలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించి, వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం మీడియా పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల, ఉర్దూ మైనారిటీ అధికారి మహ్మద్ అర్షద్ అలీ, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 28**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కుప్రియల్ లో ని మహాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల నందు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.దఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఇర్షాద్, కృష్ణ తేజ మరియు రఫీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా, బస్సులు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సరళమైన భాషలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 25వ డివిజన్ బిజెపి తరపున నామినేషన్ దాఖలు చేసిన కటకం లోకేష్..




**కరీంనగర్ వెలుతురు జనవరి 29:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ (సుభాష్ నగర్) బిజెపి తరపున కటకం లోకేష్ గురువారం రోజున నామినేషన్ దాఖలు చేశారు.. కరీంనగర్ నగరపాలక సంస్థ 25 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు కటకం లోకేష్ ఈ సందర్భంగా చెప్పారు.

# మాతృ మరణాలు, శిశు మరణాలు,నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై సమీక్షా సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 29**
జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో గురువారం అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలల కొకసారి నిర్వహించే మాతృ మరణాలు, శిశు మరణాలు, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై సమీక్షా సమావేశం








నిర్వహించబడింది. జిల్లాలో ఏప్రిల్ నుండి డిసెంబర్ 2025 వరకు మొత్తం 8 మాతృ మరణాలు సంభవించినట్లు తెలిపారు. వాటిలో 6 ఆసుపత్రుల్లో, ఒకటి ఇంటిలో, ఒకటి ప్రయాణ సమయంలో జరిగాయని వివరించారు. ఈ మాతృ మరణాలు దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (2), డోంగ్లి (2), బీర్కూర్, రాజంపేట, నిజాంసాగర్, పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కొక్కటి చొప్పున జరిగినట్లు తెలిపారు. మాతృ మరణాలకు గల కారణాలపై అడిషనల్ కలెక్టర్‌కు పూర్తి వివరాలు సమర్పించగా, గర్భిణీల ఆరోగ్య పరిస్థితులు, నిర్వహించిన పరీక్షలు, ఐరన్‌ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రల పంపిణీ, వినియోగం గురించి వివరించారు. మాతృ మరణాలకు ప్రధాన కారణాలుగా సెప్సిస్, సెప్టిక్ షాక్, మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్, అధిక రక్తపోటు, షుగర్, తక్కువ హెమోగ్లోబిన్, సెకండరీ పీపీహెచ్, ఐబీపీ వంటి కారణాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ, మాతృ మరణాల కారణాలను గుర్తించి, ఇకపై అలాంటి మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడమే ఈ సమీక్ష సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గర్భిణీలకు రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, అధిక ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రసవానికి సంబంధించిన స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ఈసీజీ, 2డీ ఈకో, ఫీటల్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలని, సరైన సమయంలో సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ఎంసీహెచ్ కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. జిల్లాలో 14 సీడీఆర్ (శిశు మరణాలు) జరిగినట్లు తెలిపారు. లింగంపేట్, బిబిపేట్ తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఈ మరణాలను నివారించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ విద్యా సూచించారు. జిల్లాలో మాతృశిశు మరణాలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. టీహెచ్ఎస్ డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ పేషంట్ ఎడ్యుకేషన్ తప్పనిసరి అని తెలిపారు. ఎనీమియా ప్రమాదాలు, శిశువులకు పాలు ఇచ్చే సరైన పద్ధతులు, నిద్రపోతూ పాలు ఇవ్వకూడదని, రెగ్యులర్ ఏఎన్సీ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. ప్రమాదకర లక్షణాలు కనిపించిన వెంటనే గర్భిణీలను జీజీహెచ్ లేదా ఎంసీహెచ్ కేంద్రాలకు రిఫర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయరాజ్, డాక్టర్ శ్రీలత, ఎండీఆర్‌సీడీఆర్ కమిటీ సభ్యులు ప్రమాదకర లక్షణాలు, నివారణ చర్యలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి పీహెచ్‌సీ నుంచి 50 శాంపిళ్లు టీల్యాబ్‌కు పంపించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. సికిల్ సెల్ వ్యాధికి సంబంధించిన రక్త పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రతి ఏఎన్సీకి ఈసీజీ, టీఫ్, 2డీ ఈకో, ఫీటల్ పరీక్షలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయరాజ్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఏమీ, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ ప్రవీణ్, డెమో వేణుగోపాల్, చలపతి, శ్రీధర్, నయీమ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లకోటుకు వీడ్కోలు, కాకి చొక్కాతో మున్సిపల్ బరిలోకి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్

**- బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్న శ్రావణి గౌడ్**

**బెల్లంపల్లి వెలుతురు జనవరి 29:**
బెల్లంపల్లి పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతూ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పనిచేసిన గుర్రం శ్రావణి గౌడ్ తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రావణి గౌడ్ మాట్లాడుతూ, ప్రజల జీవితాలను దగ్గరగా చూసిన అనుభవమే తనను ప్రజా జీవితంలోకి తీసుకువచ్చిందని తెలిపారు. "వైద్య సేవల ద్వారా సమస్యలు తెలుసుకున్నాను. కానీ వాటికి శాశ్వత పరిష్కారం కావాలంటే నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉండాలి" అని ఆమె పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన శ్రావణి గౌడ్, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అడ్డంకులను



ఎదుర్కొంటూనే చదువులో రాణించారు. చదువుపై నమ్మకంతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా ఎంపికై, గ్రామాలు, బస్తీలు, పేదల ఇళ్లలో సేవలు అందించారు. గర్భిణీ మహిళల ఆరోగ్యం, చిన్నారుల పోషణ, వృద్ధుల వైద్యం, అంటువ్యాధుల నివారణతో పాటు, త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్ల లేమి వంటి మౌలిక సమస్యలను దగ్గరగా చూసిన అనుభవం తన నిర్ణయానికి కారణమని ఆమె చెప్పారు. తన సోదరుడు గుర్రం రాజేష్ గౌడ్ బెల్లంపల్లి ప్రజలకు పరిచయమైన సేవాభావి నాయకుడని, ఆయన సేవా కార్యక్రమాల ప్రభావం కూడా తనపై ఉందని శ్రావణి గౌడ్ వెల్లడించారు. "తెల్లకోటు నాకు ఉపాధి ఇచ్చింది, కాకి చొక్కా నాకు బాధ్యతను గుర్తు చేస్తుంది" అంటూ, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి వారి సమస్యల కోసం పోరాడాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వస్తున్నానని మీడియాకు తెలిపారు. ఈ నిర్ణయం వ్యక్తిగత లాభాల కోసం కాదని, పూర్తిగా ప్రజా సేవ కోసమేనని ఆమె స్పష్టం చేశారు. బీసీ మహిళగా రాజకీయాల్లోకి రావడం ఒక గౌరవంతో పాటు పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని, ఈ ప్రయాణం పేదింటి ఆడబిడ్డలకు, చదువుకున్న యువతకు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తెల్లకోటు నుంచి కాకి చొక్కా వరకు సాగిన శ్రావణి గౌడ్ ప్రయాణం బెల్లంపల్లి రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది. ఈ అడుగు ఎంతవరకు విజయం సాధిస్తుందో కాలమే నిర్ణయించాలి.

# కమిషన్లకు కక్కుర్తి పడ్డ గత పాలకులు

**- ఎమ్మెల్యే సమక్షంలో సొంతగూటికి చేరుకున్న మాజీ కౌన్సిలర్**



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 29:**
ఆదిలాబాద్ మున్సిపాలిటీలో గత పాలకులు కమిషన్లకు పాల్పడి మున్సిపాలిటీని అభివృద్ధి చేయకుండా అడ్డుకున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ అందె శ్రీదేవి. సాయి సృజన్ .ఎమ్మెల్యే సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. వార్డు నంబర్ 47 నుండి బీఆర్ఎస్ పార్టీ కి చెందిన అందె శ్రీదేవి ఆ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే సమక్షంలో ఆమె తో పాటు పలువురు యువకులు, మహిళలు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఎమ్మెల్యే పార్టీ ఖండవాలు



కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అధికారంలోకి రావడం ఎంతైనా అవసరమని అన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన ఎన్నో గ్రామాలకు నడవలేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని ఇటీవల మున్సిపాలిటీలో విలీనమైన ఎన్నో వార్డులకు నడవలేని పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని ఇది గత పాలకుల తప్పిదమేనని పేర్కొన్నారు. నన్ను ఎమ్మెల్యే గా గెలిపించిన తర్వాత ఆదిలాబాద్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలో నే ఆదర్శ పట్టణంగా మార్చేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పశు వధశాలను తొలగించడంతోపాటు రైల్వే అండర్ బ్రిడ్జ్, ఓవర్ బ్రిడ్జ్ పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# 15వ వార్డ్ బిజెపి అభ్యర్థి పట్నం లలిత పోటీ




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 29 :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శ్రీ రామచంద్ర రావు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ . సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి . భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప . నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ అలే భాస్కర్ రాజ్ ఆశీర్వాదంతో నాయకత్వం 15వ వార్డు ప్రజల ఆశీస్సులతో నారాయణఖేడ్ పురపాలక సంఘం 15వ వార్డు భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది మీ... పట్నం లలిత మాణిక్ నారాయణఖేడ్ పురపాలక సంఘం 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పోటీ చేయడం జరిగింది.

# నేరేడిగొండ మండలం కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం..

**నేరేడిగొండ వెలుతురు జనవరి 29:**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా గురువారం రోజున ఆదిలాబాద్ జిల్లా , నేరేడిగొండ మండలం బాబుకేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా ఎం. స్వేత ఏ ఎం వి ఐ షబానా తారణం ప్రిన్సిపాల్ బాలకిషన్ రోల్మాండ టోల్ ప్లాజా మేనేజర్ కాలేజీ లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి






తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళు తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసేవిగా ఉంటాయి. ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది . రాహవీర్ పథకంలిలి గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి లిలిగోల్డెన్ అవర్ (ఒక గంటలోపు)లిలి లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జహీరాబాద్ మండలంలో డిజిటల్ విధానంలో నీటి వనరుల గణన



**జహీరాబాద్ వెలుతురు జనవరి 29:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నీటి వనరుల గణన చురుగ్గా కొనసాగుతోంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ గణనను ఈసారి ఆధునిక డిజిటల్ పద్ధతిలో చేపడుతున్నారు. బావులు, బోర్లు, చెరువులు తదితర సాగునీటి వనరుల వివరాలతో పాటు వాటి ఆధారంగా సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నమోదు చేస్తున్నారు. ఈ గణన ద్వారా మండలంలో ఎన్ని బావులు, ఎన్ని బోర్లు, ఎంత మేరకు సాగునీటి వనరులు ఉన్నాయన్న అంశాలతో పాటు వాటి క్రింద ఎన్ని ఎకరాల్లో ఏ రకమైన పంటలు సాగు చేస్తున్నారన్న పూర్తి సమాచారం సేకరించనున్నారు. సేకరించిన వివరాలను ఆన్లైన్ ద్వారా ముఖ్య ప్రణాళికాధికారికి పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వేను మండల గణాంకాధికారి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తుండగా, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



చీఫ్ సెక్రటరీ గారు ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ (ITE&C) శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఐటీ&E&C శాఖ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ గారితో పాటు శాఖాధిపతులు (HoDs), సాంకేతిక బృందం హాజరయ్యారు.



చీఫ్ సెక్రటరీ గారు ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆరోగ్య శాఖ కార్యదర్శి గారితో పాటు శాఖాధిపతులు (HoDs), ఇంజినీరింగ్ అధికారులు హాజరయ్యారు.

# కోర్టుల చుట్టూ తిప్పుతూ భయపెట్టే ప్రయత్నం

**- ఎంపీడీఓ కార్యాలయ ఘటనపై కేసులు పెట్టారు...**

**- బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తమపై పెట్టిన అక్రమ కేసుల నేపథ్యంలో జహీరాబాద్ పట్టణంలోని న్యాయస్థానానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో పాటు సీనియర్ నాయకులు నామా రవికిరణ్, కొమారి జగదీష్, ఆనందం, ఎర్రోళ్ల శివప్ప, రాథోడ్ భీంరావ్, హీరు రాథోడ్ తదితరులు కోర్టుకు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, 19-07-2025న జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో స్టేజ్ బ్యానర్‌పై జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఫోటో లేకపోవడాన్ని కార్యక్రమం ముగిసిన అనంతరం అధికారులను ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని అదునుగా తీసుకున్న కాంగ్రెస్ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి తమపై బలవంతంగా కేసులు నమోదు చేయించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. ఇది రాజకీయ కక్ష సాధింపుతో చేసిన చర్యగా పేర్కొంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, చివరకు న్యాయమే గెలుస్తుందని బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండో రోజు నామినేషన్లు





**జహీరాబాద్ వెలుతురు జనవరి 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండో రోజు ప్రశాంత వాతావరణంలో ముగిసింది. రెండో రోజు మొత్తం 70 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. తొలి రెండు రోజులలో కలిపి మొత్తం 74 నామినేషన్లు స్వీకరించారు. పార్టీల వారీగా పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ 37,బీఆర్ఎస్ 22, బీజేపీ 7, ఎంఐఎం 1, గుర్తింపు పొందిన పార్టీ నుంచి 1, ఇండిపెండెంట్లుగా 6 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, ఎన్నికల అధికారులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# రాజకీయ కక్ష్య సాదింపు చర్యలో భాగంగానే కేసీఆర్ కు నోటీసులు

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 29:**
రాజకీయ కక్ష్య సాదింపు చర్యలో భాగంగానే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారని,తెలంగాణ సాధించిన నాయకుడికి నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ ప్రజలు తిరుబతుచేస్తారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులకు నోటీసులు,రేవంత్ రెడ్డివి చిల్లర రాజకీయాలు కేసులు తప్ప మరొకటి లేదన్నారు. కేసీఆర్ పై బురద జల్లేందుకే రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తుంది. కేసీఆర్ కు నోటీసులు అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించినట్టే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తు ప్రజల దృష్టి మళ్లించేందుకు సిట్ డ్రామ కాంగ్రెస్ రాజకీయ కక్ష సాధింపులకు పరాకాష్ట ఎన్ని నోటీసులు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

# విద్యార్థులను పరామర్శించిన అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు నర్సింలు




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 29 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు విద్యార్థులు మధ్యాహ్నం తినే భోజనంలో ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో ఖేడ్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకొని హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లిన అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు నర్సింలు ఆసుపత్రికి వెళ్లి పిల్లలను పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు ఇలా జరగడానికి గల కారకులపై చర్యలు తీసుకోవాలని ఇలా జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకోవాలని విద్యా అధికారులకు సూచించారు అలాగే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు నర్సింలు మీ పిల్లలకు ఏలాంటి హాని జరగదని వారికి మెరుగైన వైద్యం అందిస్తారని విద్యార్థుల యొక్క తల్లితండ్రులకు ధైర్యం తెలిపారు.

# నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ అభ్యర్థిని బలపరచండి

**- ఖేడ్ మున్సిపల్ లో ఒకటో వార్డ్ అభ్యర్థిగా బస్వపురం లక్ష్మి విట్టల్ గారిని ఆదరించండి**

**- మున్సిపల్ సమస్యల పైన నిరంతరం శ్రమిస్తాం సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి**

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 29 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ ఒకటో వార్డు నుండి పోటీ చేస్తున్న అభ్యర్థికి ఒకటో వార్డు ఓటర్స్ మహాసేనులు అభ్యర్థికి ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం 100 సంవత్సరాలుగా ఎర్రజెండా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తరుణంలో ఈరోజు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బసవపురం లక్ష్మీ విటల్ గారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి విట్టల్ తాను పనిచేసుకుంటూ ఇతరులకు ఉపాధి కల్పిస్తున్న వ్యక్తి అన్నారు ఈరోజు ఎర్రజెండా పార్టీ అవకాశం తో మున్సిపల్ లో పోటీ చేయడానికి సిద్ధపడ్డారు కావున వార్డు సభ్యులందరూ వార్డు ఓటర్లందరూ వారికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్ సతీష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్ పి రాజేష్ చంద్ర

**- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మనోభావాలు కించపరిచే పోస్టులపై కఠిన చర్యలు.**

**- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 29**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ గారు సందర్శించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు మరియు పోలీస్ బందోబస్తును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (వీశీసవశ్రీ జశీవ శీట జశీఅఎబష్) కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం లేదా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా కార్యాలయములో ప్రత్యేక బృందం ప్రతి పోస్టును నిశితంగా గమనిస్తుందని తెలియజేశారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలు లేదా అభ్యర్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు



సమాచారం అందించాలని కోరారు. ఈ నామినేషన్ కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు నోటీసులు కక్షసాధింపు చర్య

**- ఇది ప్రతీకారం తప్ప మరోటి కాదు**

**- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
విచారణల పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు. ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ దురుద్దేశం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# మేడారం జాతరను జాతీయపండుగగా గుర్తించాలి

**- కేంద్రానికి విజ్ఞప్తి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**మేడారం,జనవరి 29( వెలుతురు):**
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండోసారి సమ్మక్క-సారక్క జాతర ఇదేనని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భక్తుల సౌకర్యార్థం అనేక శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, సమ్మక్క?సారక్క జాతరను 'జాతీయ పండుగ'గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రుల పర్యటనతో ఈ అంశం త్వరలోనే సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారక్క జాతరను గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, మరో కుంభమేళాగా ఆయన అభివర్ణించారు. ఈ మహాజాతర విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బంది మరియు సహకరించిన మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇన్‌ఛార్జ్ మంత్రి పర్యవేక్షణలో కేవలం 90 రోజుల్లోనే ఆలయ అభివృద్ధి పనులు మరియు మౌలిక వసతులు పూర్తి చేసినట్లు తెలిపారు. సాధారణంగా నాలుగు రోజులపాటు జరిగే జాతరను, ఈసారి భక్తుల రద్దీ దృష్ట్యా విస్తృత ఏర్పాట్లతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు జాతర ప్రశాంతంగా, సవ్యంగా కొనసాగుతోందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చి సేవలందించిన సిబ్బంది మరియు సమాచారాన్ని ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గద్దెల పునర్నిర్మాణం సహా మౌలిక సదుపాయాల పనులు నిర్ణీత కాలంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం గారికి విజ్ఞప్తి చేసినట్లు, అలాగే జాతర నిర్వహణకు మరింత ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కేంద్ర మంత్రులకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులు హాజరవుతున్న ఈ మహాజాతరలో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంటూ, జాతర విజయవంతానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు మరియు మీడియా మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 2వ వార్డు ఉద్ది మంజుల అభ్యర్థిగా నామినేషన్ స్వీకరించు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 29 :**
నారాయణఖేడ్ మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్ని సందర్భంగా 2వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉద్ది మంజుల గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వార్డు ప్రజలు తన అవకాశం కల్పిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృ చేస్తానని ఆమె తెలిపారు.

# 13వ వార్డు నంబర్ గా మొహమ్మద్ మైనొద్దీన్ ఖురేషి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 29**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా 13వ వార్డు నుండి మొహమ్మద్ మైనొద్దీన్ ఖురేషి ఈరోజు నామినేషన్ వేశారు.

# కెసిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ మండిపాటు

**- సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాజీమంత్రి వేముల**



**నిజామాబాద్,జనవరి 29( వెలుతురు):**
బీఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు సిట్ నోటీసు జారీ చేయడంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు సహించబోరని ఆయన అన్నారు. సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తన స్వగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను వేల్పూర్‌లో దగ్ధం చేశారు. ఉద్యమ నాయకుడిగా, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లో తీవ్ర అభద్రతా భావం పెరిగిపోయిందని, తన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో కప్పిపుచ్చుకునేందు సిట్‌లు, కమిషన్ల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి పనులు

**- ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయండి**

**- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులను ప్రారంభోత్సవ కార్యక్రమాలలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గురువారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన 11 వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది.

## స్కామ్‌లకు కేంద్రంగా తెలంగాణ

**న్యూఢిల్లీ,జనవరి 29 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడానికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ.. ఓ ఫెయిల్యూర్ నాయకుడు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంబించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

**న్యూఢిల్లీ,జనవరి29 వెలుతురు:**
పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తాము మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ఈూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శు భసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

- బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు
- నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి



**హైదరాబాద్,జనవరి29 వెలుతురు:**
ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.

## ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

- గతంలో అధికారం ఇస్తే ఏం చేశావు
- రుషికొండను బోడిగుండు చేశావు
- మద్య నిషేధం పేరుతో ఏరులై పారించావ్
- వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటనపై మండిపడ్డ షర్మిల



**విజయవాడ,జనవరి 29 వెలుతురు:**
జగన్ పాదయాత్ర ఇప్పుడు ఎందుకు... అధికారం కోసమే కదా అని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అధికారం ఇస్తే.. జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్సార్ జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్... ఆ తర్వాత వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మాట్లాడారు. మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు. ప్రజల్లో ఉన్నారా, కనీసం వారి నాయకులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారా..?. సీఎంగా అసలు జనాల్లోకి ఆయన ఎప్పుడు వచ్చారు. ఎన్నికలకు ముందు సిద్ధం సభలతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ ఏం చేద్దామని అనుకుంటున్నారు. ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే.. ఆయనకు అధికారం ఇచ్చి చూడండి అని అబ్రహం లింకన్ అన్నారు. అధికారంలో ఉన్న జగన్ పని తీరు మనమంతా చూశాం' అని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్‌కు అధికారం సూట్ కాలేదు.. ఆయన నైజం మారాలి.. ఆయనలో మార్పు రావాలని షర్మిల అన్నారు. 'జగన్‌లో స్వార్థం తగ్గి ప్రజలకు సేవ చేసే గుణం రావాలి. అప్పటి వరకు దేవుడు కరుణించడు.. ప్రజలు కూడా ఆదరించరు. 2027 జూలైలో జగన్ పాదయాత్ర చేస్తే.. ఇప్పుడు ఎందుకు ప్రకటన చేయడం. మేము ఇప్పుడు యాత్ర చేస్తున్నాం కాబట్టి ప్రకటించాం. జగన్ ఉపాధి హామీ పథకం కోసం, కూలీల కోసం యాత్ర ఎందుకు చేయడం లేదు. మంరేగా కోసం మేము కూలీలకు అండగా నిలిచాం. జగన్ పాదయాత్ర ఎందుకోసం, ఎవరి కోసం.. ప్రయోజనం ఏంటో చెప్పాలి' అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

## మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి భూసేకరణ పూర్తి

- విమానాశ్రయాల అథారిటీకి భూముల అధికారిక అప్పగింత
- కాకతీయ కళ ఉట్టిపడేలా విమానాశ్రయం నిర్మిస్తామన్న రామ్మోహన్ నాయుడు



**హైదరాబాద్,జనవరి 29( వెలుతురు):**
వరంగల్ మామునూరు విమానాశ్రయ అభివృద్ధి కోసం చేపట్టిన భూసేకరణ పక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. సేకరించిన భూములను నేడు బేగంపేట్ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడుకు అధికారికంగా అప్పగించారు. ఈ భూముల అప్పగింత కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విమానయాన విభాగం డైరెక్టర్ భారత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రవాణా, రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు / భవనాలు మరియు రవాణా శాఖల సీనియర్ అధికారులు, భారత విమానాశ్రయాల అథారిటీ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, దేశంలో ప్రాంతీయ వైమానిక అనుసంధానాన్ని విస్తృతంగా పెంచుతూ సామాన్య ప్రజలకు విమాన ప్రయాణాన్ని సులభతరం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మామునూరు విమానాశ్రయాన్ని త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూసేకరణను సమయపాలనతో, సమర్థవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. భూముల అప్పగింత అనంతరం మామునూరు విమానాశ్రయ అభివృద్ధి వ్యయం మొత్తాన్ని భారత విమానాశ్రయాల అథారిటీ భరిస్తుందని తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్టులో 2,500 మీటర్ల రన్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, అగ్నిమాపక మరియు భద్రతా సదుపాయాలు, అనుబంధ మౌలిక వసతుల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి 2 నుండి 2.5 సంవత్సరాలలో విమానాశ్రయాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మామునూరు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని కాకతీయుల శిల్పకళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇది కేవలం రవాణా సదుపాయంగా కాకుండా, ప్రాంతీయ గుర్తింపును ప్రతిబింబించే ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఒక విమానాశ్రయం ఎలా ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు మరియు పట్టణాభివృద్ధికి దోహదపడుతుందో వివరించారు. అదే విధంగా మామునూరు విమానాశ్రయం వరంగల్‌తో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దిశానిర్దేశర చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. నిజాం పాలన కాలంలో 1930లో నిర్మితమైన ఈ విమానాశ్రయం స్వాతంత్ర్యానికి ముందు దక్షిణ భారతదేశంలో అతిపెద్ద విమానాశ్రయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకప్పుడు ప్రధాన వైమానిక కేంద్రంగా ఉన్న మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించడం ద్వారా వరంగల్ చారిత్రక ప్రాధాన్యతను తిరిగి తీసుకురావడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భూసేకరణను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వరంగల్ (మామునూరు) విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి భూసేకరణతో పాటు అవసరమైన అన్ని అనుమతుల పక్రియ పూర్తిచేసి, వాటి క్లియరెన్స్ సర్టిఫికెట్లను కేంద్ర పౌర విమానయాన శాఖకు అందజేయడం గర్వకారణమని తెలిపారు. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక విమానాశ్రయానికి, ప్రస్తుత ముఖ్యమంత్రి వరంగల్‌ను అభివృద్ధి కేంద్రంగా, రెండవ రాజధానిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. రైతులను ఒప్పించి, వారికి న్యాయం చేస్తూ భూసేకరణ పూర్తిచేయడం రాష్ట్ర ప్రభుత్వ సమిష్టి కృషి ఫలితమని అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా పరిశ్రమలు, టెక్స్టైల్ పార్కులు, కార్గో రవాణా, పర్యాటకం విస్తరించి వరంగల్-?కరీంనగర్, వరంగల్-ఖమ్మం, వరంగల్-హైదరాబాద్ కారిడార్ల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుతం ఒక్కటే విమానాశ్రయం ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ విమానాశ్రయాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని ముందుకు తీసుకెళ్లినందుకు కేంద్ర పౌర విమానయాన శాఖకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, రైతుల సహకారంతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరంగల్ ప్రజల కలను నెరవేర్చడంలో కీలక ముందడుగు పడిందన్నారు. ఇదే విధంగా కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలు ఇప్పటికే సమర్పించామని, కేంద్రం నుంచి సాధ్యాసాధ్యత అనుమతులు లభించిన వెంటనే భూసేకరణ పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగిస్తుందని స్పష్టం చేశారు. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ మరియు అభివృద్ధి ద్వారా ఉత్తర తెలంగాణలో వైమానిక అనుసంధానం బలోపేతం కావడంతో పాటు వాణిజ్యం, పర్యాటకం మరియు సమగ్ర సామాజిక?ఆర్థిక అభివృద్ధికి గణనీయమైన దోహదం చేకూరనుంది. రాష్ట్రంలోని ఒక చారిత్రక వైమానిక వారసత్వ కేంద్రం తిరిగి పునరుజ్జీవనం పొందనుంది.

## హ్యాకర్లపై వేధింపులు తగవు

- వారికి రుణాలిచ్చి ఆదుకోవాలి
- హ్యాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- ఇళ్లు, ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి
- సిఐటియు నగరశాఖ డిమాండ్




**విజయవాడ,జనవరి 29( వెలుతురు):**
మున్సిపల్ అధికార్ల, పోలీస్‌ల వేధింపులు ఆపాలని,అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా ముద్ర రుణాలను మంజూరు చేయాలని, హాకర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వ్యాపార కూడళ్ళలో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి అన్నారు. .కాశీనాథ్ మాట్లాడుతూ హకర్స్ మరియు తోపుడు బండ్లు మీద వ్యాపారం చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని, పోలీస్, మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు,ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి.కావున ఈ సమ్మెలో చిరువ్యాపారాలు చేసుకునే హాకర్లందరూ వ్యాపారం బంద్ చేసి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమ్మె రోజు జరిగే ప్రదర్శన సభలను జయప్రదం చేయాలని హాకర్స్ / తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) పిలుపునిస్తున్నది. కేంద్రంలోని మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తుంది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికుల్ని కట్టు బానిసలుగా చేస్తుంది.ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వంటి ప్రజలకు నష్టం చేసే అనేక విధానాలను అమలు చేసి దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసింది. దీనితో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న హాకర్ల పరిస్థితి మరింత దిగజారి కుటుంబాలను నడుపుకోవడం కూడా కష్టంగా మారింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ నగరంలో చిరువ్యాపారాల ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న హాకర్లు వేలాది మంది ఉన్నారు. వీరంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ప్రభుత్వం ఉపాధి చూపించకపోయినా.ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. హాకర్లు బట్టలు, పండ్లు, పూలు, తినుబండారాలు, కూరగాయలు. ఆకుకూరలు, ఎ÷-లాస్టిక్, ఫ్యాన్సీ సామాన్లు, నిత్యావసర సరుకులను రోడ్సైడ్ ఫుట్పాత్ల మీద, మార్కెట్ల కూడళ్ళలో, తోపుడుబండ్లు, సైకిళ్ళు, ఎ÷-లాట్ఫారం రిక్షాల ద్వారా ఇంటింటా తిరుగుతూ అమ్ముతుంటారు. వీరి ఉపాధిని దెబ్బతీసి నోటి దగ్గర కూడును లాగేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మున్సివల్, అధికారులు, పోలీసుల వేధింపులు పెరిగాయి.ట్రాఫిక్ కు ఇబ్బందనే పేరుతో తొలగిస్తున్నారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే.దుర్గారావు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఉపాధి కల్పించకపోగా ఉన్న షాపులు, బండ్లను బలవంతంగా తొలగిస్తున్నారు.్ర ÷న్లు వేసి కేసులు నమోదు చేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ఆశీళ్ళు బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఉపాధి కాపాడుకునేందుకు, భారాలను, కేసులను ఎదుర్కొనేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలి. పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ చేసిన మన ప్రభుత్వాలు ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్న హాకర్లకు కనీసం బ్యాంకు లోన్లు కూడా ఇవ్వటంలేదు. అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, టిఫిన్ బండ్లు నడుపుకునే వారికి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పద్ధతి రద్దుచేసి, సాధారణ సిలిండర్ ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోవటంలేదు. మనమే కాకుండా అనేక తరగతుల కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు పాలవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె పిలుపులో హకర్స్ కూడా భాగస్వాములు కావాలి. ఇతర కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఈ క్రింది పేర్కొన్న మన డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరుతూ జరిగే సమ్మెలో వ్యాపారాలు బంద్ చేసి పాల్గొందామని పిలుపునిచ్చారు. హాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.జీవిత బీమా, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, విజయవాడ హకర్స్ మరియు తోపుడు బండ్లు యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, బి.వెంకటేశ్వరరావు, సి.హెచ్.మురళి.కార్యనిర్వహణ కార్యదర్శి బి.లక్ష్మణ్,నగర నాయకులు స్రవంతి, మస్తాన్, సూరమ్మ, సాయి, బొర్రా లక్ష్మీ,పద్మ, పిడుగు శ్రీను,రాము, మున్నా, వాసు,గోపీ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ వార్తలు

# ఒడిదుడుకుల మధ్య సూచీలు

**- చివర్లో 800 పాయింటుల లాభంతో ముగింపు**




**న్యూఢిల్లీ, జనవరి29( వెలుతురు):**
గత రెండ్రోజులుగా లాభపడుతూ వస్తున్న దేశీయ సూచీలు గురువారం ఉదయం నష్టాల బాటలో సాగాయి. ఒక దశలో భారీగా నష్టపోయాయి. అయితే చివర్లో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో అనూహ్యంగా పుంజుకున్నాయి. ఇంట్రాడే కనిష్టంతో పోల్చుకుంటే 800 పాయింట్లకు పైగా లాభపడ్డాయి. చాలా రోజుల తర్వాత విదేశీ మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, మెటల్ ఇండెక్స్ లాభాలను ఆర్జించడంతో సూచీలు కోలుకున్నాయి. దీంతో సెనెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి . గత సెషన్ ముగింపు (82,344)తో పోల్చుకుంటే గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు నష్టాల్లోనే చలించింది. ఒక దశలో దాదాపు 600 పాయింట్లు కోల్పోయి 81, 707 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత నష్టాల నుంచి కోలుకుంది. చివరకు సెన్సెక్స్ 221 పాయింట్ల లాభంతో 82,566 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 76 పాయింట్ల లాభంతో 25,418 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఏబీబీ ఇండియా, నాల్కో, ఆయిల్ ఇండియా, టాటా స్టీల్, అదానీ గ్రీన్ ఎనర్జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. కేపీఐటీ టెక్నాలజీస్, కెనరా బ్యాంక్, సోలార్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 359 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 102 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.95గా ఉంది.

## మున్సిపల్ ఫిర్యాదులపై ఇసి యాప్ ప్రారంభం




**హైదరాబాద్, జనవరి29( వెలుతురు):**
తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదులు చేయడానికి ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా సులభంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అలాగే.. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయొచ్చని ఎస్ఈసీ పేర్కొంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. మొత్తం 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్లకు అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 11వ తేదిన పోలింగ్ జరగనుంది, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# హోంగార్డు ఆస్తులు 20కోట్లు


**- ఎసిబి దాడుల్లో బట్టబయలు**



**విజయనగరం, జనవరి29( వెలుతురు):**
ప్రభుత్వ ఉద్యోగులు అడ్డదారిలో అక్రమాస్తులు కూడబెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు నిత్యం ఎక్కడో ఒక చూట చూస్తూనే ఉంటాం. అయితే కొన్నిసార్లు వాళ్లు చేస్తున్న ఉద్యోగానికి వెనకేసిన అక్రమ సంపాదనకు పొంతనే ఉండదు. అలాంటి షాకింగ్ ఘటనే ఏపీలో వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఓ హోంగార్డు భారీగా అక్రమాస్తులు కూడబెట్టి హాట్ టాపిక్‌గా మారాడు. విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. విజయనగరం, గుర్ల, విశాఖపట్నం ప్రాంతాల్లోని శ్రీనివాస రావు నివాసాల్లో తనిఖీలు చేసి, సుమారు రూ.20 కోట్లు అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టుగా గుర్తించారు. శ్రీనివాసరావు ఏసీబీలో 15 ఏళ్లు పనిచేసి అధికారుల దాడుల గురించి ముందుగానే సమాచారమిచ్చి డబ్బులు తీసుకునేవాడని, అవినీతి ఆరోపణలు రావడంతో అతడిని పోలీస్ కార్యాలయానికి బదిలీ చేశారని ఏసీబీ అధికారులు వెల్లడించారు. హోంగార్డు శ్రీనివాసరావు ఇంటితోపాటు అతడి సన్నిహితులు, బంధువుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. సాధారణ హోంగార్డు ఉద్యోగం చేసే వ్యక్తి ఇంత భారీ మొత్తంలో ఆస్తులు సంపాదించడం ఇప్పుడు తెలుగు రాష్టాల్లో్ర చర్చనీయాంశంగా మారింది. ఇవాళ తెల్లవారుజాము నుంచే ఏసీబీ బృందాలు రికార్డులను పరిశీలిస్తున్నాయి.

## ఛత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోల మృతి

**రాయ్‌పూర్, జనవరి29( వెలుతురు):**



ఛత్తీస్‌గఢ్ మరోమారు రక్తమోడింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్ జిల్లా దక్షిణ భాగంలోని అడవీ ప్రాంతంలో గురువారం ఉదయం 7.00గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుండి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, 9ఎంఎం పిస్టల్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు. జనవరి 3న బస్తర్ ప్రాంతంలోని బీజాపూర్ సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పద్నాలుగు మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో సుమారు 22మంది మావోయిస్టులు మరణించారు.

# జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

**- మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు**

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**విజయవాడ,జనవరి29( వెలుతురు):**
జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్టాల్లో్ర ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా



సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

**- ముగ్గురికి బెయిల్ మంజూరు..మరో ఇద్దరికి రద్దు**

**అమరావతి,జనవరి29( వెలుతురు):**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్



మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

## భక్తజన సంద్రంగా మేడారం

**- లక్షలాదిగా తరలివస్తున్న జనం**

**ములుగు,జనవరి29( వెలుతురు):**
ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడారంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. సమ్మక్క గద్దెనెక్కనున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర



సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. నేపథ్యంలో మేడారంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇక రాష్ట్ర రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. జాతర ఏర్పాట్లను స్వయంగా బైక్ నడుపుతూ పరిశీలించారు. జనవరి 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలిరానున్నారు. వనదేవత సమ్మక్క.. గురువారం గ్దదెపైకి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లపై జిల్లాకు చెందిన మంత్రి సీతక్క ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# రాష్ట్రాన్ని కలుషితం చేస్తునన జగన్

**- అప్పడప్పడు వచ్చి విషం చిమ్ముతున్నారు**


**- జగన్‌పై ఎంపి అప్పలనాయుడు మండిపాటు**



**న్యూఢిల్లీ,జనవరి 29( వెలుతురు):**
జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారనిటీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధప్రదేశ్‌లో నివాసమున్నారా? అని జగన్‌ను ప్రశ్నించారు. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామిక వేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్‌కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు.దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు.. నాలుగు పిల్లర్లుగా రాష్టాన్ని్ర దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బడ్జెట్ పై రియల్ ఆశలు

**ముంబై, జనవరి29( వెలుతురు):**
ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2026ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న తరుణంలో, రియల్ ఎస్టేట్ రంగం మరోసారి భారీ అంచనాలు పెట్టుకుంది. పుంజుకుంటున్న ప్రీమియం హౌసింగ్ డిమాండ్, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి, పెరుగుతున్న నిర్మాణ వ్యయాలతో, పరిశ్రమ సమస్యలు పరిష్కరించగల, పర్మిషన్స్ వేగవంతం చేయగల, విస్తరిస్తున్న రంగానికి అనుగుణంగా చేపట్టే సంస్కరణల బడ్జెట్ కోసం రియల్ ఎస్టేట్ రంగం ఎదురు చూస్తోంది. గృహ రుణ పన్నుపై ఉపశమనం కోరుకునే గృహ కొనుగోలుదారుల నుంచి పరిశ్రమ హోదా, వేగవంతమైన అనుమతులను కోరుతున్న డెవలపర్‌ల వరకు, భారతదేశ పట్టణ వృద్ధికి సంబంధించిన తదుపరి దశను రూపొందించడానికి బడ్జెట్ 2026 ఒక కీలకమైన క్షణంగా భావిస్తున్నారు.భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇటీవలి త్రైమాసికాల్లో గణనీయమైన వృద్ధిని ప్రదర్శించింది, దీనికి బలమైన తుది-వినియోగదారుల డిమాండ్, పెరుగుతున్న ఆకాంక్షలు, మౌలిక సదుపాయాలలో స్థిరమైన ప్రభుత్వ పెట్టుబడి కారణమయ్యాయి. అయినప్పటికీ, సవాళ్లు కొనసాగుతున్నాయి. కొనుగోలుదారులలో ఎక్కువ మందికి ఆర్థిక వెసులుబాటు ఒక అడ్డంకిగా ఉంది, అయితే డెవలపర్లు ఫైనాన్సింగ్ ఖర్చులు, నియంత్రణ జాప్యాలు, పెరుగుతున్న ఇన్‌పుట్ ధరలతో ఇబ్బంది పడుతున్నారు.పాధి కల్పన, ఉఆఖలో ఈ రంగం పాత్ర




బలమైన ముద్ర వేస్తోంది. అందుకే సరైన గుర్తింపును కోరుతుందని పరిశ్రమ లీడర్లు వాదిస్తున్నారు. రియల్ ఎస్టేట్ అధికారికంగా పరిశ్రమ హోదాను మంజూరు చేయాలనే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ . దీన్ని నెరవేర్చాలని కోరుతున్నారు. ఇది చౌకైన వ్యవస్థీకృత నిధులను అన్‌లాక్ చేస్తుంది. నియంత్రణ పర్యవేక్షణను క్రమబద్ధీకరిస్తుంది.పట్టణ ప్రాంతాల్లో సరసమైన గృహాల విస్తరించడానికి చాలా స్కోప్ ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్ 2, టైర్ 3 నగరాల్లో భూమి, నిర్మాణ ఖర్చులను ప్రస్తుత ధరల పరిమితులు ఇకపై ప్రతిబింబించవని డెవలపర్లు వాదిస్తున్నారు, ఇక్కడ గృహ డిమాండ్ పెరుగుతోంది కానీ అధికారిక ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయని అంటున్నారు.ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ వైపు పెరుగుతున్న డిమాండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించే మరొక ధోరణి. అనేక మార్కెట్లలో మిడ్-ప్రీమియం, హై-ఎండ్ విభాగాలు సరసమైన గృహాలను అధిగమిస్తుండటంతో, డెవలపర్లు సంస్థాగత పెట్టుబడి, దీర్ఘకాలిక మూలధన ప్రవాహాలకు మద్దతు ఇచ్చే విధానాలను కోరుకుంటున్నారు. సౌకర్యవంతమైన వర్క్‌స్పేస్ విభాగంలో, 315 వర్క్ అవెన్యూ వ్యవస్థాపకుడు మానస్ మెహ్రోత్రా, కోవర్కింగ్ సేవలకు, ముఖ్యంగా స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలకు రాయితీ, స్లాబ్ ఆధారిత ఊు రేట్ల కోసం పిలుపునిస్తున్నారు. ఇంటీరియర్ ఫిట్-అవుట్‌లపై బ్లాక్ చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తొలగించాలని, కోవర్కింగ్ చెల్లింపులపై 10 శాతం ుఆూ హేతుబద్ధీకరణను కూడా ఆయన కోరుకుంటున్నారు. భారతదేశ కోవర్కింగ్ పర్యావరణ వ్యవస్థను స్కేల్ చేయడానికి మెరుగైన నగదు ప్రవాహ నిర్వహణ, సంస్థాగత ఫైనాన్స్‌కు ప్రాముఖ్యత చాలా అవసరం అని అంటున్నారు. భారతదేశం రియల్ ఎస్టేట్ రంగం టైర్ 2కు విస్తరణ తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నందువ గృహ డిమాండ్‌ను నిర్మాణాత్మకంగా పెంచడానికి బడ్జెట్ 2026 ఒక అవకాశం అని ఖీఇం ఇండియా అఖా ప్రవీణ్ శర్మ అన్నారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా స్థిరమైన సరసమైన గృహ మద్దతు, మరింత ఆచరణాత్మక గృహ రుణ పన్ను ప్రయోజనాలు, వేగవంతమైన ఆమోదాల అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు.గృహ డిమాండ్ మాత్రమే కాదు, రాబోయే దశాబ్దంలో భారతదేశ వృద్ధిని నిర్వచించే విస్తృత పట్టణ పరివర్తన కూడా ప్రమాదంలో ఉంది. దాదాపు 250 అనుబంధ పరిశ్రమలకు రియల్ ఎస్టేట్ ఇంధనంగా పనిచేస్తుండటంతో, మద్దతు ఇచ్చే, ఊహించదగిన, సంస్కరణ-ఆధారిత బడ్జెట్ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలోపేతం చేయగలదని, స్థోమతను మెరుగుపరచగలదని, భారతదేశ రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను మరింత ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ ప్రాతిపదికన ఉంచగలదని పరిశ్రమ నాయకులు వాదిస్తున్నారు.

# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

**- కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ**

**న్యూఢిల్లీ,జనవరి 29( వెలుతురు):**
కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం



ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్






కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

## వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ

వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాల్నైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.



# హైప్ క్రియేట్ చేసినా..ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.

## వారణాసిలో వెలిసిన భారీ హోర్డింగ్స్.. మహేష్ బాబు సినిమాకి సంబంధించినవేనా?

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, హాలీవుడ్ స్టార్ ప్రియాంకా చోప్రా జోనస్, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్న భారీ పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండియన్ సినిమాల స్థాయిని కొత్త ఎత్తులకు తీసుకెళ్లబోతోందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను 2027 వేసవిలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ముందుగానే ప్రకటించారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీపై మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో తరచుగా పలు ఊహాగానాలు, అనధికారిక తేదీలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా అలాంటి ఊహలకు మరింత ఊపొచ్చేలా ఒక కొత్త తేదీ ప్రచారంలోకి వచ్చింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, 'వారణాసి' సినిమాను 2027 ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారనే ప్రచారం మొదలైంది. ఈ తేదీకి సంబంధించిన చర్చలు ఒక్కసారిగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజమౌళిమహేష్ బాబు కలయిక ఎన్నో ఏళ్లుగా అభిమానుల కలగా ఉన్న సంగతి తెలిసిందే. ఆ కల ఇప్పుడు పాన్ వరల్డ్ స్థాయిలో సాకారం అవుతుండటంతో, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ తేదీ చర్చకు మరింత ఆసక్తిని జోడించిన విషయం ఏమిటంటే, వారణాసి నగరంలో కనిపించిన కొన్ని హోర్డింగ్ విజువల్స్.







ప్రపంచవ్యాప్తంగా పవిత్ర నగరంగా పేరొందిన వారణాసి నుంచే, అదే పేరుతో తెరకెక్కుతున్న సినిమా విడుదల తేదీ బయటకు వచ్చినట్లుగా ప్రచారం జరగడం అభిమానుల్లో ఉత్కంఠను రెట్టింపు చేసింది. ఈ వినూత్న ప్రచారం నిజమైనదేనా? లేక ఫ్యాన్ మేడ్ హైప్ మాత్రమేనా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. అయితే, ఈ తేదీపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. మేకర్స్ నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు ఇది కేవలం ప్రచారమేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ, రాజమౌళి సినిమా కావడంతో ఇలాంటి ప్లాన్డ్ హైప్ కూడా నిజమే కావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా చూస్తే, 'వారణాసి' సినిమా విడుదల తేదీపై కొనసాగుతున్న ఈ చర్చలు సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో తెలియకపోయినా, రాజమౌళిమహేష్ బాబు కాంబినేషన్ ప్రేక్షకులకు ఓ అపూర్వమైన సినీ అనుభూతిని అందించబోతోందన్న నమ్మకం మాత్రం అభిమానుల్లో బలంగా నెలకొంది.

## ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం

### పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది. పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.



## అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం

### తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్

పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే



నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# లడ్డూ కల్తీ పాపం జగన్ అండ్ కో..దే

- కల్తీ నెయ్యి వాడారని సిట్ తేల్చింది
- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




**ఒంగోలు, జనవరి29( వెలుతురు):**
జగన్ హయాంలో తిరుపతి లడ్డూను కల్తీ చేశారని.. ఆ పాపం జగన్ అండ్‌కో దేనని ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. కెమికల్స్ ఉపయోగించి లడ్డూ తయారు చేశారని ఆగ్రహించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.250 కోట్ల అవినీతి చేసిన వాళ్లని జైలుకు పంపితే దాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగం అని ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో మంత్రి సత్యకుమార్ గురువారం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేసిన వాళ్లని వదిలేయండి, రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయండి, తలలు ఎగరేసి నరుకుతామనే వాళ్లని ఉపేక్షించాలనేలా జగన్ మాట్లాడుతున్నారన్ని÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల వల్ల.. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఓ వ్యక్తిగత విషయాన్ని వైసీపీ బూతద్దంలో చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. 'వ్యక్తిగత విషయాలను కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. జగన్ మాటలు చూసి ఆయన అవగాహన రాహిత్యంపై నవ్వొస్తోంది. సొంత బాబాయ్‌కు గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా నమ్మించాలని జగన్ చూశారు. సొంత చె÷–లలెలి మీదే తండ్రిని చంపిన కేసు మోపేందుకు కుట్రపన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి భూములు కొట్టేయాలని ప్రయత్నించారు. సొంత ఖజానా నింపుకోవడం కోసం నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీయడం జగన్‌కు పాపంగా అనిపించడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా బాధ్యతలు విస్మరించి అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారు' అని మంత్రి ధ్వజమెత్తారు. కదిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణి మరణిస్తే.. ఆస్పత్రి మూసివేశామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 'ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించినట్లుగా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవముంటే జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. వారానికి ఒకరోజు విజిటర్ పొలిటీషియన్‌లా జగన్ ఏపీకి వచ్చి పోతున్నారు. జగన్‌కు ఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పారు. ఆత్మ విమర్శ చేసుకుని సరైన మార్గంలోకి రాకపోతే.. మీ రాజకీయ సమాధి మీరే కట్టుకున్నట్లే. ఏపీలో అమాయకులను మా ప్రభుత్వం అరెస్ట్ చేయలేదు. మద్యం కేసులో ఉన్నవాళ్లు, ప్రజల ప్రాణాలు తీసినవాళ్లు, పోలింగ్ బూతుల్లోకి వెళ్లి గొడ్డలితో దాడులు చేసిన వాళ్లే అరెస్టయ్యారు' అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గీతం ఆధీనంలో 54.79 ఎకరాల భూమి క్రమబద్ధీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా ఆందోళన

- అడ్డుకున్న గీతం భద్రతా సిబ్బంది



**విశాఖపట్నం, జనవరి29( వెలుతురు):**
గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమి క్రమబద్ధీకరణను వైసీపీ వ్యతిరేకిస్తోంది. గురువారం ఆ భూములను పరిశీలించేందుకు విశాఖపట్నంలోని వైసీపీ నేతల బృందం వెళ్లింది. ఈ బృందాన్ని మెయిన్ గేట్ వద్ద గీతం యూనివర్సిటీ భద్రతా సిబ్బంది అడ్డుకుంది. దీంతో ఆ బృందంలోని సభ్యులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరసన చేపట్టారు. దాంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు రంగంలోకి దిగి.. ఆ బృందాన్ని అక్కడ నుంచి తరలించేందుకు చర్యలు చేపట్టారు. గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కౌన్సిల్ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను విశాఖపట్నంలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు స్థానికంగా ఆ పార్టీ నేతలు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకోసం ఈ భూములు పరిశీలించేందుకు సదరు బృందం గురువారం గీతం యూనివర్సిటీ వద్దకు చేరుకుంది. ఆ బృందం యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించింది. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని.. ఆందోళనకు దిగిన వైసీపీ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు.


# రెండు లారీలు ఢీకొన్న ఘటనలో డ్రైవర్ సజీవ దహనం



**కాకినాడ, జనవరి29( వెలుతురు):**
కత్తిపూడి వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఓ లారీని మరో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. 16వ నంబర్ జాతీయ రహదారిపై లారీ యూటర్న్ తీసుకుంటుండగా.. అదే సమయంలో వేగంగా వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. దీంతో ఓ లారీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. ఆ రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలార్పేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి బాధ్యుడైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా.. జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఇక సజీవ దహనమైన డ్రైవర్ స్వస్థలం కోల్‌కతా అని పోలీసులు వెల్లడించారు.

# అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు

- టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐల విషయంలో జాగ్రత్త పడాలి
- కేంద్రాన్ని హెచ్చరించిన ఆర్థిక సర్వే



**న్యూఢిల్లీ, జనవరి29( వెలుతురు):**
వస్తువులు, సేవల విషయంలో అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. మరీ ముఖ్యంగా టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐ, ట్రేడ్ కంట్రోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని.. లేదంటే అమెరికా, చైనా దేశాల మధ్య భారత్ క్రాస్ ఫైర్ అవ్వక తప్పదని తెలిపింది. కేంద్ర బడ్జెట్ 2026 – 27 సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో 'ది ఎకనామిక్ సర్వే 2025 – 26' భారత్‌ను హెచ్చరించింది. అమెరికా, చైనాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఎకనామిక్ సర్వే ప్రకారం.. ప్రపంచ రాజకీయాల్లో చైనా, అమెరికా దేశాల మధ్య గట్టి పోటీ నడుస్తోంది. చైనాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని అమెరికా.. అమెరికాను అన్ని రంగాల్లో వెనక్కు తోసేయాలని చైనా పావులు కదుపుతున్నాయి. అమెరికా ఆధిపత్యం సాగిస్తున్న రంగాలపై చైనా దృష్టి సారించింది. అమెరికా కూడా అదే పని చేస్తోంది. ఒకే విధమైన ఆలోచనలు ఉన్న దేశాలను కలుపుకొని సెక్యూర్ ఏఐ ఎకోసిస్టమ్‌ను తయారు చేయాలని అమెరికా చూస్తోంది. సాధారణంగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, క్రిటికల్ ఏపీఐలు, సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆధిపత్యం కొనసాగిస్తున్న దేశాలే ప్రపంచ రాజకీయాల్లో పవర్‌ను కలిగి ఉంటాయి. భారత్ ఈ రెండు దేశాలపై ఆధారపడటం తగ్గించాలి. వస్తువులు లేదా సేవల విషయంలో ప్రత్యామ్నాయం లేని దేశంగా తప్పకుండా ఎదగాల్సిన అవసరం ఏంతైనా ఉంది. అలా చేయకపోతే ప్రపంచ రాజకీయాల్లో భారత్ పట్టు కోల్పోతుంది. అమెరికా, చైనాల మధ్య జరిగే గొడవల వల్ల భారత్ ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. చైనా గనుక దిగుమతులపై ఆంక్షలు విధించినా లేదా ధరల్ని పెంచినా దాని ప్రభావం భారత తయారీ రంగంపై తీవ్రంగా ఉంటుంది. అలాగే అమెరికా.. పాలసీలను కఠినతరం చేస్తే దాని ప్రభావం భారత సర్వీస్ సెక్టార్‌పై తీవ్రంగా ఉంటుంది.

# కెసిఆర్‌కు నోటీసులపై మండిపడ్డ బిఆర్ఎస్

- కక్షపూరిత రాజకీయాలకు పరాకాష్టగా విమర్శలు
- రేవంత్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం
- మండిపడ్డ పలువురు మాజీ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, జనవరి29( వెలుతురు):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీచేయడంపై ఆ పార్టీ వర్గాలు మండిపడ్డాయి. ఇది పూర్తిగా కక్షపూరిత రాజకీయమని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పరాకాష్ఠ అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని హెచ్చరించారు. ఈ మేరకు హరీష్‌రావు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్‌రావు తన పోస్టులో పేర్కొన్నారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలంపాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం అంటే సూర్యునిపై ఉమ్మి వేసే ప్రయత్నమేనని మండిపడ్డారు. పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు, సిట్ పేరుతో నోటీసులు జారీచేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట అని హరీష్‌రావు విమర్శించారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందవచ్చని భావించడం రేవంత్‌రెడ్డి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చరిత్రను సృష్టించిన నాయకుడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని హరీష్‌రావు మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు ఇదే నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగనికి పరాకాష్ట అని మండిపడ్డారు. పరిపాలన విధివిధానాలు తెలియని వాళ్లు పాలకులుగా ఉండటం దురదృష్టకరమని.. నియంతృత్వ పోకడలకు ప్రజలే అడ్డుకట్టవేస్తారని క్రాంతి కిరణ్ అన్నారు. కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేసిందని మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ తెచ్చిన ధీరుడికి కేసులు, కొట్లాట, కోర్టులు కొత్తకాదు అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు కేసీఆర్. ఈ కాంగ్రెస్ నేతల సిట్, బొట్‌లకు భయపడబోరన్నారు. న్యాయస్థానాల మీద, వ్యవస్థ మీద నమ్మకం ఉందన్నారు. కమిషన్లు, సిట్‌లు, కేసులులకు అదరం బెదరమన్నారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకనే సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపారని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చిందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉంది. మా కేసులకు, నోటీసులకు భయపడేది లేదు. అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందని స్పష్టం చేశారు.

# మొక్కు తీర్చుకునేందుకు ఎడ్లబండ్లే...



**వరంగల్, జనవరి29( వెలుతురు):**
మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభంగా జరుగుతోంది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకూ మాత్రమేకాదు, తెలుగు రాష్ట్రాలు, దూరప్రాంతాల నుంచి రోజూ లక్షలాదిగా భక్తులు మేడారం జతరకు తరలివెళు తున్నారు.మేడారం సమ్మక్కా ,సారలమ్మ జాతర దర్శించుకోవడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చేవారు. ఆ తరువాత కాలంలో ఎడ్ల బండ్లపై రావడం ఆనవాయితీగా మారింది. వ్యవసాయ ఆధారిత గ్రామాలు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఎడ్లబండ్లపై అమ్మవారి జాతరకు ఓ నాలుగు రోజుల ముందే కుటుంబ సమేతంగా బయలుదేరేవారు. ముఖ్యంగా తెలంగాణలో ప్రతీ గ్రామం నుంచి బండెనక బండి కట్టి, పదహారు బళ్లు కట్టి అన్నట్లుగా ఒక్కో ఊరు నుంచి వందల బళ్లు మేడారం జాతరకు కదిలేవి. ఈ ఏడాది కూడా ఎడ్ల బండి సెంటిమెంట్ విషయంలో ఎక్కడా తగ్గేదే లేదంటున్నారు మేడారం భక్తులు. ఏఐ యుగంలోకి ప్రవేశించినా ఎడ్ల బండ్లంటేనే అమ్మవారికి మహా ఇష్టమంటున్నారు. ఈ ఏడాది మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనంతగా అద్భుతంగా ఏర్పాట్లు చేసింది. మేడారం ప్రాంగణాన్ని వందల కోట్లతో కన్నుల పండుగగా అభివృద్ధి చేయడమేకాదు, దూర ప్రాంతాల నుండి మేడారం వెళ్లే భక్తుల కోసం వేలాదిగా ఆర్టీసి బస్సు సర్వీసులు నడపడమేకాదు, ఏకంగా తొలిసారి రెండు హెలికాప్టర్ల ను ఏర్పాటు చేసి గంటన్నరలో మేడారం దర్శనం చేసి తీసుకొచ్చేందుకు సర్వం సిద్దం చేసింది. హనుమకొండలో మీరు అలా హెలికాప్టర్ ఎక్కితే కేవలం 35 నిమిషాల్లో మేడారం , 30నిమిషాల్లోపు మేడారం దర్శనం, మరో 35 నిమిషాల్లో తిరిగి హనుమకొండకు చేర్చేలా హెలికాప్ట్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఒక్కో వ్యక్తికి 36వేలు టిక్కెట్ ఖర్చుతో మొత్తం మేడారం దర్శనం అనుభూతి కల్పిస్తున్నారు.కేవలం గంటన్నరలోనే దర్శనం పూర్తి చేసుకునే అవకాశంతోపాటు అందుబాటులో ఆర్టీసి బస్సులు, ప్రవేటు వాహనాలు ఇలా అనేక మార్గాల ద్వారా మేడారం చేరుకునే సదుపాయాలు ఉన్నా, నేటికీ తెలంగాణలోని అనేక గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై భక్తులు భారీగా తరలిరావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మాకు మగ బిడ్డ పుడితే ఎడ్ల బండిపై మేడారం వస్తామని మొక్కుకున్నాం. అమ్మ అనుగ్రహించింది ,మగ బిడ్డ పుట్టాడు. అందుకే ప్రతీ ఏడాది ఎడ్ల బండిపైనే మేడారం గద్దెలను దర్శించుకుంటున్నామని జాతరకు వస్తున్న కొందరు భక్తులు చెబుతున్నారు. ఇలా కొందరు సంతానం కోసం, మరికొందరు అనుకున్నది సాధించడం కోసం.. ఇలా మొక్కులు తీరడంతో ఎడ్ల బండ్లపైనే ప్రతీ జాతరకు సుదూర ప్రాంతాల నుండి సైతం తరలివస్తున్నారు.ఒక్కో ఎడ్ల బండిపై ఒక్కో కుటుంబం , వారితోపాటు అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి మేకపోతు,నాటు కోడి, నాలుగు రోజులకు అవసరమైన మద్యం, ఎడ్లకు ఓ ఐదు రో?జులకు సరిపడా ఎండుగడ్డి, ఎడ్ల బండ్ల మధ్యలో ఆపి సేదతీరేందుకు , పొలామధ్యలో దారాలు వేసి రాత్రి సమయంలో నిద్రించేందుకు పరదాలు, వంటకు అవసరమైన రైస్, కూరగాయలు, ఉప్పు, పప్పు, కట్టెలు, ఇలా అన్నీ ఎడ్ల బండిపైన సర్దుకుని మేడారం జాతరకు కుటుంబ సమేతంగా బయలుదేరడం తరతరాలుగా లక్షలాది మంది భక్తులకు ఓ సెంటిమెంట్ గా వస్తోంది. తెల్లవారుజామున లేచి, ఆరోజుకు సరిపడా మూడుపూటల భోజనం సిద్దం చేసుకుని ఇంటి వద్ద మొదలైన మేడారం ప్రయాణం, ప్రతీ పది లేదా పదిహేను కిలోమీటర్లకోసారి ఎడ్లను ఆపి, కాసేపు అందమైన పంటచేల మధ్యలో , ఆహ్లాదరకమైన అడవి మార్గంలో సేద తీరుతీరుతుంటారు. వాగులకు సమీపంలో భోజనం చేయడం, రాత్రి సమయంలో అక్కడే డేరాలు వేసుకుని నిద్రించడం, తిరిగి తెల్లవారుజామున మళ్లీ ప్రయాణం మొదలుపెట్టడం.. ఇలా మేడారం చేరుచుకునే మార్గమధ్యలో ఎడ్లబండి ప్రయాణం అంటే మాటల్లో చెప్పలేని సరికొత్త అనుభూతి అనడంలో ఏ మాత్రం సందేహంలేదు.అన్నదమ్ములు, ఆడపడుచులు, అక్క చెల్లెళ్లు , అత్త కోడళ్లు.. ఇలా అంతా తమ ఎడ్లబండ్లపై మేడారం సమీపంలో ఒకేచోటకు చేరుకుంటారు. అక్కడే ఎడ్లబండ్లకు డేరాలు కట్టి గుడారాలుగా మార్చుకుంటారు. అలా నాలుగు రోజులపాటు మేడారం పరిసర ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు ఒక్కటై మేడారం గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటారు. మందు ,ముక్క లేకుండా జాతర పూర్తవ్వదనే విషయం తెలిసిందే.. అలా సరదాగా గడపడం కోసం రెండేళ్ల కోసారి తెలంగాణలో రైతుల కుటుంబాలేకాదు, రైతులను నమ్ముకున్న ఎద్దులు సైతం ఎదురుస్తుంటాయట, ఓ ఏడాది జాతరకు వెళ్లిన ఎద్దులు, అదే మార్గం గుర్తుపెట్టుకుని రైతు చెప్పకుండానే మేడారం జాతర వద్దకు తీసుకెళ్లడం మరో విశేషంగా చెప్పవచ్చు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com